తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 12 వెల : 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 12 వెల : 6.50

**సుప్రీంకోర్టులో ఇక రోజూ బెయిలు విచారణలు** 9లో

**రాజీవ్ హంతకుల విడుదలపై కేంద్రం రివ్యూ పిటిషన్**

# అంగన్‌వాడీల్లో సంస్కరణలు



## మహిళా సంక్షేమం, హాస్టళ్లపై సిఎం జగన్ సమీక్ష
## కొన్ని కేంద్రాల్లో పిల్లలకు ఫ్లేవర్డు మిల్క్

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ,శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టినట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరి స్తున్నామన్నారు.గ్రామీణ స్త్రీలల్లో అత్య ధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళతో సహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు తెలిపారు.ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంట గదిలో ఏర్పాటు చేస్తామన్నారు.అత్యంత ఆధునీకంగా వంట గదులను ఉంచుతామన్నారు.హాస్టళ్ళలో ఉండాల్సిన సిబ్బంది కచ్చితంగా ఉంచాలన్నారు.ఖాళీగా ఉన్న 759 మంది సంక్షేమ అధి కారులు,80 మంది కేర్‌టేకర్లు పోస్టులను భర్తీ చేస్తామన్నారు.ఆదివాసీ గురుకులపాఠశాలల్లో 171 మంది హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియా మకానికి అను మతినిచ్చారు.పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళలో క్లాస్-4 ఉద్యోగుల నియామకంపైనా దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రతి హాస్టల్‌ను పరిశీలించి, కల్పిం చాల్సిన సౌకర్యాలు,ఉండాల్సిన సిబ్బంది తదితరంశాలపై ముందుగా సమాచారాన్ని తెప్పించుకోవాలన్నారు. మహిళా,శిశుసంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.ఇందుకు సంబంధించిన పనులన్ని వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు.అంగన్‌వాడీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.వాటి ఫలితాలను సమీక్షించాలన్నారు.ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు.డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు.మొదట పైలెట్‌ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తామన్నారు,ఆ తరువాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీలల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు,మొత్తం మూడుదశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవుతుందన్నారు.గురుకుల పాఠశాలలు,హాస్టళ్ళతో కలిపి 3013 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలన్నారు.మొదటి దశలో మొత్తం సుమారు 1366చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.దశాబ్దాలూ వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నింటిని కుడా మొదటి విడుతలోనే బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు.హాస్టళ్ళు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉండాలన్నారు..వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకూడదన్నారు.ఈపథకం కింద మనం మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడులేని రీతిలో రూ. 1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టంచేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీచదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆ దిశలో మనం చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లక్షాధికారి కావాలన్నారు. ఇంటబయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మూడేళ్ళ తమ పాలనలో అమ్మ ఒడి, రైతుభరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465కోట్లు సుమారు నాలుగు కోట్లలబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళల్లో రూ.45వేలు ≫2



# ప్రైవేటు రాకెట్ ప్రయోగం సక్సెస్

## ఐదు నిమిషాల్లోనే గమ్యానికి దూసుకెళ్లిన విక్రమ్-ఎస్
## స్కైరూట్‌లోకి మరిన్ని సంస్థలు
## తెలుగుబిడ్డల ప్రతిభాపాటవం
## భారత అంతరిక్ష పరిశోధనలో సరికొత్త మలుపు

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

ఐదున్నర దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనలో శుక్రవారం ఒక సరికొత్త మలుపు చోటుచేసుకుంది. ఇప్పటిదాకా ఇస్రో మాత్రమే రాకెట్లను తయారు చేసి ప్రయోగిస్తోంది. అయితే శుక్రవారం ఒక ప్రైవేటు కంపెనీ మొట్టమొదటిసారి రాకెట్‌ను తయారు చేసి విజయవంతంగా ప్రయోగించింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించింది. రెండేళ్ల క్రితం భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేటు సంస్థలను రాకెట్ల తయారీలోనూ భాగస్వామ్యం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ ప్రయోగం జరిగింది. అయితే స్కైరూట్ సక్సెస్‌తో ఇదే మార్గంలో వందకు పైగా స్టార్టప్‌లు ఇస్రోతో ఒప్పందానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికి 15 ఒప్పందాలు కుదిరినట్లు శుక్రవారం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ప్రకటించారు. అంతరిక్ష పరిశోధన చరిత్ర కొత్త అధ్యాయంలో ప్రవేశించినట్లు ఆయన పేర్కొన్నారు. స్కైరూట్ ప్రతినిధులైన ఇద్దరు యువకులు పవన్‌కుమార్, నాగభరత్‌ను అభినందనల జల్లులతో ముంచెత్తారు. వీరిద్దరినీ యుంగ్ హీరోలుగా కొనియాడారు. శ్రీహరికోటలో స్కైరూట్ ప్రయోగం పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. వాస్తవానికి ఇది అతి చిన్న రాకెట్. ఇంకా చెప్పాలంటే మనం ప్రయోగిస్తున్న అతి చిన్నఉపగ్రహాలతో ఈ రాకెట్ సమానం. కేవలం 6మీటర్ల ఎత్తు, 375 సెంటీమీటర్ల వ్యాసార్థంతో 545కిలోల బరువుతో ఒకే ఒకఘన ఇంధన బూస్టర్‌తో ఈ రాకెట్‌ను నిర్మించారు. శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్‌కాంప్లెక్స్ నుంచి సరిగ్గాఉదయం 11.30గంటలకు ≫2



రాకెట్ నమూనాను చూపిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇన్‌స్పేస్, స్కైరూట్ ప్రతినిధులు

# జనవరిలో ఓటర్ల తుది జాబితా

## ఓటుహక్కు కోసం డిసెంబర్ చివరిదాకా దరఖాస్తుకు అవకాశం
## బిఎల్‌ఓల పనితీరు సంతృప్తికరం
## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా



శుక్రవారం గుంటూరు నగరంలో టిజెపిఎస్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

**గుంటూరు, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా 16-19 సంవత్సరాల వయసు ఉన్న వారు స్వయంగా లేదా పోలింగ్ బూత్ లెవల్ అధికారి ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వం ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా కోరారు. శుక్రవారం తాడికొండ నియోజకవర్గం పరిధిలోని ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూ పాఠశాలలోని 189వ పోలింగ్ కేంద్రాన్ని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి టీజే పిఎస్ కళాశాలలోని 59, 49 పోలింగ్ కేంద్రాలను ముకేష్‌కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల సంఖ్య, ఎస్ఎస్ఆర్2023 ప్రీ రివిజన్‌లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఓటర్ ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు, వికాలంగులు, ట్రాన్స్‌జండర్స్, హోమ్‌లెస్ పీపుల్స్ ఓటర్ల వివరాలను సంబంధిత బిఎల్‌ఓలను వివరాలు అడిగారు. బిఎల్‌ఓ రిజిస్టర్లు,ఫార్మాట్లు, ఓటు ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు కోసం అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఓటరు ఫారాలపై బిఎల్‌ఓలకు ఉన్న అవగాహనను తెలుసుకుని సంతృప్తి వ్యక్తంచేశారు. ఓటర్ల జాబితా సవరణ, మార్పులు చేర్పులు,చనిపోయిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై బిఎల్‌ఓలకు సూచనలు చేశారు. పోలింగ్ బూత్‌ల్లో బిఎల్‌ఓ ప్రత్యేకంగా కన్పించేలా ఐడి కార్డు, టోపీలను అందించాలని జిల్లా కలెక్టర్‌కు ముకేష్‌కుమార్ మీనా సూచించారు. అనంతరం అమీనాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూపాఠశాలలో ఆయన విలేకరుతో మాట్లాడారు. ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవల్ అధికారి ప్రధాన వ్యక్తి అని, ఎస్ఎస్ఆర్ 2023 ఓటర్ల జాబితాకు సంబంధించి క్షేత్రస్థాయిలో బిఎల్ఓ పనితీరును పరిశీలిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాకు అన్ని అంశాలను పరిశీలించటం జరిగిందని, బిఎల్‌ఓల పనితీరు సంతృప్తిగా ఉందన్నారు. ఎస్ఎస్ఆర్ 2023కు సంబంధించి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పబ్లిష్ చేయటం జరిగిందన్నారు. క్లైయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించటం జరుగుతోందన్నారు. ఓటుహక్కుకోసం డిసెంబర్‌నెల చివరి వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జనవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో చేర్చటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, గుంటూరు ≫2



# హెటిరో కేసు కొట్టివేతకు 'సుప్రీం' తిరస్కృతి

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్‌తో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హెటిరో సంస్థలు వేసిన పిటిషన్ సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.ఈ కేసులో ఇప్పటికే హెటిరో గ్రూప్ క్వాష్ పిటిషన్‌ను సీబీఐ కోర్టు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తోసిపుచ్చాయి. తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హెటిరో గ్రూపు సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. పిటిషన్‌పై జస్టిస్ జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్‌ల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.హెటిరో డ్రగ్స్ సంస్థలపై కేసు కొట్టివేయదగినదిగా లేదని విచారణ సందర్భంగా జస్టిస జోసెఫ్ వ్యాఖ్యానించారు. ఏ1గా ఉన్న జగన్ కంపెనీ ప్రారంభించకుండానే హెటిరో గ్రూప్ రూ.350 ప్రీమియంతో షేర్లు కొనుగోలు చేసింది.పెట్టుబడులు పెట్టాక హెటిరో 80 ఎకరాలు కేటాయించారు. ఇవన్నీ దాచేస్తే దాగని సత్యాలుగా ధర్మాసనం అభిప్రాయపడింది. హెటిరో గ్రూప్ మొత్తాన్ని ఎఫ్ఐఆర్‌లో చేర్చడం సరికాదన్నారు. కంపెనీ సిబ్బందిపై కేసు పెట్టాలికానీ, కంపెనిపైకాదని హెటిరో తరపు న్యాయ ≫2

# ఐఆర్ఆర్ అవకతవకలపై నారాయణ విచారణ

## రోజంతా ప్రశ్నించిన సిఐడి అధికారులు



**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి హైదరాబాద్,నవంబరు18:** హైదరాబాద్‌లో టిడిపి నేత, ఏపీ మాజీ మంత్రి నారా యణ నివాసంలో ఏపీ సిఐడీ విచారణ జరిగింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదింటి వరకు నారాయణను ప్రశ్నిం చారు. ప్రస్తుతం ఆయన కూకట్‌పల్లి లోధా బెలేజాలోని కూతురు నివాసంలో ఉండటంతో అధికారులు అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. ఏపీ రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలపై అధికారులు విచారణ జరిపారు. ఈసందర్భంగా మాజీ మంత్రి నారాయణను పలుప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఆయనకు 160 సీఆర్పీసీ కింద ఇప్పటికే అధికారులు నోటీసు ఇచ్చారు. 2014-19 మధ్య ఇన్నర్ రింగ్‌రోడ్డు భూసేకరణలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. అలైన్‌మెంట్ మార్చడంతో రామకృష్ణా హౌసింగ్,హెరిటేజ్ ఫుడ్స్, ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, లింగమనేని అగ్రికల్చర్ ఫామ్స్, జయని ఎస్టేట్‌కు లబ్ధిచేకూర్చాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. అప్పటి సిఎం చంద్రబాబు ప్రోద్బలంతోనే నారాయణ నాటి మున్సిపల్ మంత్రి హోదాలో అలైన్‌మెంట్ మార్పులు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే నారాయణ బెయిల్‌ను సుప్రీంకోర్టులో ఏపీ సిఐడి సవాల్ చేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో సిఐడీ విచారణకు ≫2

# 'బ్రేక్' దర్శనంలో మార్పులు!

## డిసెంబర్ 1 నుంచి అమలుకు సిద్ధం
## వేళల్లో మార్పుపై అధికారుల కసరత్తు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు మరింత సాఫీగా, సంతృప్తిగా స్వామివారి దర్శనం చేయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తుచేపట్టారు. ఈ మార్పుల్లో భాగంగా అనాదికాలంగా అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని తెల్లవారుజాము నుంచి ఉదయం 8గంటలకు అనుమతించేలా చూడనున్నారు. ఇప్పటికే విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు, అమలువిధానంపై టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, సీనియర్ డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,ఆలయ వర్గాలతో కూలంకుషంగా చర్చించారు. ఈ మేరకు డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు విఐపి బ్రేక్‌దర్శనాలను ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేయాలనేది సూచనప్రాయంగా నిర్ణయించారు. అయితే ఉదయం 10.30-11గంటల మధ్య ప్రాంతంలో సుపథమ్ మార్గం నుంచి ఆలయం లోపల ఉన్న సంపంగిప్రాకారంలోనికి కల్యాణోత్సవసేవ గృహస్థభక్తులను అనుమతించాల్సి ఉంది. ఈ భక్తులు వైకుంఠమ్ 1 క్యూలైన్‌లో కదిలేవంతెన పైనుంచి ఎలిఫెంట్ గేట్ క్యూలైన్ ద్వారా ఆలయ మహాద్వారం వరకు చేరుకోవాల్సి ఉంది. ఇందుకు అన్ని దర్శనాల లైన్లను అర్ధగంటపాటు నిలుపుదలచేస్తున్నారు. ఇలా విఐపి బ్రేక్ దర్శనాల భక్తులకు కొంత కంపార్టుమెంట్లలోనే, క్యూలైన్‌లోనే బ్రేక్ ఇచ్చి ఆ తరువాత అనుమతించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విఐపి బ్రేక్ సమయాన్ని మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేయాలనేది సూచాయప్రాయ నిర్ణయం. ఈనెలరోజులు సాధ్యాసాధ్యాలు, ప్రోటోకాల్ విఐపి భక్తుల నుంచి వచ్చే సూచ నలు, సలహాలు తీసుకుని తదుపరి ఈ సమయాన్ని కొనసాగించాలనేది టిటిడి వర్గాల ఆలోచన.

**బ్రేక్‌లో గంటకు వెయ్యిమందికి దర్శనం:** సాధారణంగా తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల క్యూలైన్‌లో స్వామివారి దర్శనాలను గంటకు 4వేలమందివరకు చేయిస్తుంటే,విఐపి బ్రేక్‌లో గంటకు వెయ్యిమంది భక్తులవరకు దర్శనం చేయిస్తున్నారు. ఇలా రోజుకు దాదాపు నాలుగైదువేలమంది వరకు భక్తులను విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆనందనిలయంలో కులశేఖరపడి వరకు (శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సన్నిధికి 10అడుగుల ముందుకు)భక్తులను అనుమతిస్తారు.ఇదే విధానం ప్రస్తుతం అమలు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల గంటకు వెయ్యిమంది నుంచి 1200మంది వరకు భక్తులకు దేవదేవుని ప్రశాంతంగా దర్శనం చేయిస్తున్నారు. ఇలా ఏకంగా నాలుగైదువేలమంది భక్తులు వరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకొంటుండటంతో అమాంతం మూడున్నరగంటల నుంచి నాలుగుగంటల సమయం ఈ దర్శనాలకే సరిపోతుంది. ప్రస్తుతం తిరుమల ఆలయంలో తెల్లవారుజామున జరిగే సుప్రభాత సేవమొదలు అర్చన,తోమాల సేవలవరకు గృహస్థ భక్తులను కులశేఖరపడి వరకు అనుమతించి సన్నిధిలోని శ్రీవారిని దర్శించుకునే ≫2



కర్నూలు జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# నన్ను రెచ్చగొడితే తరిమి తరిమి కొడతా

## వైఎస్సార్సీపై చంద్రబాబు మండిపాటు
## కర్నూలు జిల్లా పర్యటనలో బాబుకు చేదు అనుభవం
## చంద్రబాబు గోబ్యాక్ అంటూ నినాదాలు
## చెప్పులతో ఉభయ పార్టీల కార్యకర్తలు పరస్పర దాడులు

**కర్నూలు, నవంబరు 18,ప్రభాతవార్త బ్యూరో :** ఎవర్రా రాయలసీమ ద్రోహి అంటూ సీఎం జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టాలని చెప్పింది నేను, సీఎం జగన్ ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయం చేస్తున్నాడు అని బాబు మండి పడ్డారు. తనతో పెట్టుకుంటే తరిమి తరిమి కొడతానంటూ బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆయన ఆవేశంకు కార్యకర్తల ఆవేశం జతకలవడంతో టీడీపీ-వైఎస్సార్సీ కార్యకర్తల మధ్య చెప్పుల యుద్ధం నడిచింది. అప్పటికిశాంతించని బాబు స్వయంగా చెప్పు విసురుతున్న ఒక వైసీపీ కార్యకర్తను చూపించి వాన్ని తన్నండ్రా అంటూ మండిపడ్డారు. చోద్యం చూస్తున్న పోలీసులపై ఆయన తీవ్ర విమర్శలుచేశారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా టీడీపీఆఫీస్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సభలో చంద్రబాబు మాట్లాడుతుండగా చంద్రబాబు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు, లాయర్లు చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. చంద్రబాబు పైకి చెప్పులు విసిరారు. దీంతో ≫2

# డిజిటల్ ఆరోగ్యంలో ఎపి భేష్

## నేషనల్ హెల్త్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటి) వి.కిరణ్ గోపాల్

**సచివాలయం, నవంబరు18, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటలైజ్ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ స్థాయిలో కృషి చేసిందని నేషనల్ హెల్త్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటి) వి.కిరణ్ గోపాల్ ప్రశంసించారు. శుక్రవారం విజయవాడలోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆయూష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఓరియంటేషన్ మరియు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎ, ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధులతో కిరణ్ గోపాల్ మాట్లాడుతూ అభా హెల్త్‌కార్డుల జారీలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ ప్రక్రియలో ఏపి వైద్య ఆరోగ్యశాఖ చొరవ తీసుకుని ముందుందన్నారు. అభా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రవేట్ ఆసుపత్రులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి,ఎపిశాక్స్ పిడి జిఎస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అభా హెల్త్ కార్డుల జారీ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ముందు నిలవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. డిజిటల్ యుగం వైపు దేశం దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో వైద్య ఆరోగ్యరంగం కూడా ఆ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఆశించిన మేర డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటే ఏ రంగంలోనైనా పరిశోధన చేసేందుకు వీలవుతుందన్నారు. ఆయూష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ద్వారా సమర్ధవంతమైన వైద్య వ్యవస్థ ఏర్పాటవుతుందని అభిప్రా ≫2

# చర్చిలు, క్రైస్తవ శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.175కోట్లు 2లో

వార్త

ఉదయించే సూర్యునివలె మంచితనం ఎప్పుడూ ప్రకాశిస్తూ ఉంటుంది.

-ఎసెన్‌బర్గ్

- డాల్వి

# మాంద్యం అంచున బ్రిటన్

ఒకప్పుడు ప్రపంచదేశాల్లో సగానికిపైగా ప్రాంతాలను పాలించిన రాజరికవ్యవస్థ ఉన్న రాజ్యం నేడు ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఐదేళ్లలోనే నలుగురు ప్రధానమంత్రులను కూడా చవిచూసిన బ్రిటన్‌లో ఆర్థిక సుస్థిరత మచ్చుకైనా కనిపించడంలేదంటే ఎవ్వరికీ నమ్మశక్యంగాలేదు. కానీ వాస్తవానికి ఇదేనిజం. ద్రవ్యోల్బణం ఆ దేశంలో ప్రస్తుతం చుక్కలనంటింది. 41 ఏళ్ల గరిష్టానికి అంటే 11శాతానికిపైగా నమోదైంది. ఒక్కనెలలోనే ఇలా ఉందంటే ధరల పెరుగుదల ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది. ప్రధానులు మారినప్పుడల్లా ఇచ్చే హామీలు కొన్ని బ్రిటన్ ఆర్థికవ్యవస్థకు చేటుతెస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి అనుమానంలేదు. ఆరువారాలు మాత్రమే ప్రధాన మంత్రిగా ఉన్న మాజీ విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్ హయాంలో 45శాతం పన్నుల తగ్గింపు వంటి అంశాలు ఎంతో ప్రతికూలతను తెచ్చిపెట్టాయి. మార్కెట్లు ఒక్కసారిగా కుదుపునకులోనయ్యాయి. స్టాక్‌మార్కెట్లకుసైతం భారీ నష్టాలు సంభవించాయి. గతప్రధాని ఇచ్చిన ఎన్నికల హామీ పన్నుల్లో కోతవిధిస్తామన్న భరోసా బ్రిటన్ ఖజానాకు 45 బిలియన్ పౌండ్లమేర భారంగా మారింది. అందువల్లనే ప్రస్తుత ప్రధానిగా పగ్గాలుచేపట్టిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ లిజ్‌ట్రస్ విధానాలన్నింటినీ నిలిపివేసారు. పన్నులకోత హామీపై యుటర్న్ తీసుకోవడంతోపాటు ప్రభుత్వ వ్యయాన్ని కూడా తగ్గించేందుకు ఉపక్రమించారు. వ్యయంలో కోత విధించడం ద్వారా 30 బిలియన్ పౌండ్లను ఖజానాకు ఆదాచేయాలన్న లక్ష్యంగా ఉంది. అలాగే పన్నులను పెంచడంద్వారా మరో 24 బిలియన్ పౌండ్లు రాబట్టేయోచనలో ఉన్నారు. ఇక ఇంధన కంపెనీలకు వచ్చే లాభాలపై విండ్‌ఫాల్‌ట్యాక్స్‌ను పెంచాలని కూడా నిర్ణయించారు. వీటన్నింటిద్వారా అప్పటికప్పుడు ఆర్థిక వ్యవస్థ స్థిరపడుతుందని కూడా చెప్పలేం. అయితే ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా బ్రిటన్‌కు ఇంధనభారం పెరిగింది. ఫలితంగా ధరలు ఆకాశాన్ని తాకాయి. మరోపక్క ఇన్వెస్టర్లలో విశ్వాసం కూడా సడలింది. దీనివల్ల విధిగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ జోక్యం అనివార్యమైంది. డాలరుతో పౌండ్ విలువలు గరిష్టస్థాయికి క్షీణించిపోవడంవల్లనే సెంట్రల్‌బ్యాంకు జోక్యం చేసుకోవాల్సివచ్చింది. దీనివల్లనే ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు సామాన్య,మధ్యతరగతి ప్రజలు పిల్లలకు స్కూళ్లలోఉచిత భోజనం స్కీంను కూడా విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉండటంతో రిషిసునక్‌కు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను ముందు గాడిలోపెట్టే ప్రధాన బాధ్యతలు భుజానికెత్తుకున్నారని ప్రస్తుత కార్యాచరణ చెపుతోంది. అన్నివిధాలా చర్యలు తీసుకున్నప్పటికీ బ్రిటన్ బడ్జెట్‌లో 40 బిలియన్‌పౌండ్ల లోటు కనిపిస్తోంది. ఈ లోటునుభర్తీ చేసేందుకు ఎగుమతులు పెంచాలి, ఇన్వెస్టర్లలో విశ్వాసం పెంపొందించి పెట్టుబడులను రాబట్టుకోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. అలాగే విదేశీ వీసాలు పెంపుతో మేధావులను రప్పించుకోవడంద్వారా ఉత్పత్తిరంగానికి, సేవలరంగానికి మరికొంత ఊతం ఇచ్చే విధంగా సునక్ ప్రణాళికలు ఉండాలి. ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక ఉత్పత్తి అంటే రాబడులపరంగా భారీగా పతనం అయింది. మూడోత్రైమాసికంలోనే 0.2శాతంగా ఉంది. మరోరెండేళ్లపాటు మాంద్యం అంచున బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని సెంట్రల్ బ్యాంక్ ఇప్పటికే ప్రకటించింది. ప్రభుత్వ రుణాన్నికూడా తగ్గించాల్సిన అవసరం ఉంది. కొవిడ్ అనంతర పరిణామాలతో జిడిపిలో 98 శాతం ప్రభుత్వ రుణమేఉంది. అందువల్లనే ఇపుడు కార్పొరేట్ రంగంపై దృష్టిపెట్టారు. 25నుంచి 35శాతం వరకూ పెంచేందుకు నిర్ణయించారు. 2024నుంచి 2028 వరకూ పెంచితే కొంత ఊరట కలుగుతుంది. అలాగే విద్యుత్ ఉత్పత్తిదారులు కూడా కొంత తాత్కాలిక సుంకం 45 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఈపన్నుల రూపంలో వచ్చే ఏడాది 14 బిలియన్ పౌండ్లు పెరుగుతాయని అంచనా. మొత్తంగా ఆర్థికవ్యవస్థ క్రమేపీ కోలుకోవాలంటే ప్రస్తుతం బడ్జెట్‌లో మార్పులు కోతలు అనేకం రావాలి. అత్యవసరంగా 30 బిలియన్ పౌండ్లు ప్రభుత్వ వ్యయంలో కోత విధించడంతోపాటు పన్నులపెంపు ద్వారా 24 బిలియన్ పౌండ్లు రాబట్టే ప్రణాళికలతో బడ్జెట్ రూపొందించారు. ఈ పన్నులపెంపు మొత్తం సంపన్నులపైనే ఉంటుండటంతో కొంతమేర ప్రజలనుంచి ప్రస్తుత ప్రధానిపై నిరసన తగ్గే అవకాశం కూడా లేకపోలేదు. బడ్జెట్ పార్లమెంటు ఆమోదం పొందడంతోపాటు ప్రజామోదం కోసం కొన్ని సంక్షేమాలు కూడా తప్పనిసరి అవుతాయి. ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగితేనే మళ్లీ భారీస్థాయి పెట్టుబడులను రాబట్టుకోవచ్చు. ఇపుడున్న పరిస్థితుల్లో ఇంధన కంపెనీలు మినహా బ్రిటన్‌లో మరెవ్వరికీ ఆశించినస్థాయిలో ఆర్థిక పరిపుష్టి కూడా లేదని తెలుస్తోంది. అలాగేబ్రిటన్ గడచిన 15ఏళ్లుగా రుణభారం తగ్గించుకోవాలని చూసినా ఎక్కడా తగ్గలేదు. ఆదేశ జిడిపిలో రుణనిష్పత్తి 98శాతానికి చేరిందంటే ఎంతమేర రుణభారం పెరిగిందో అవగతం అవుతోంది. గతపాలకుల నిర్వాకాలవల్ల కొంత యూరోపియన్ యూనియన్ దేశాలనుంచి బ్రిటన్ నిష్క్రమించడం ద్వారా మరికొంత ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని చెప్పాలి. బ్రెగ్జిట్ అనంతర పరిణామాలు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను మరింత కృంగదీసాయని చెప్పకతప్పదు. వీటితోపాటు కొవిడ్ పర్యవేక్షణ అనంతరం ప్రభుత్వ విధానాలుకూడాకొంతకారణం అయితే రాజకీయ అనిశ్చితికూడా ఆర్థికమాంద్యం ఏర్పడటానికి కొంత తోడైంది. ఈనేపథ్యంలో ప్రధాని రిషిసునక్ రూపొందించే బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి దోహదంచేసేదిగా ఉండాలి. ఆర్థికరంగంలో అనుభవజ్ఞుడైన సునక్ ఆ దిశగా త్వరత్వరగా అడుగులువేస్తేనే ప్రపంచదేశాల్లో బ్రిటన్ ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసుకున్నవారవుతారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

# ఆకస్మిక నిరసనలతో సామాన్యుల పాట్లు!

*ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అనిపించినా ఇది వాస్తవం.*

దామెర్ల సాయిబాబ

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో, త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తారోకో,ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో మామూలు ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారంకోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యల పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా అకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉంది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని, మురికి కాలువ నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటల తరబడి జాతీయ రహదారులపైనే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలు,ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు, దూరప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు,సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనపట్ల అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ఇలాంటి దాడులు జరగడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం డాక్టర్లలో ఉన్నా సమ్మెదారి తప్పదు. సమ్మె చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమకు భద్రత లేదని, భవిష్యత్‌లో దాడులు మరింత పెరిగి ఉద్యోగం చేయడం కూడా కష్టం అవుతుందని, భయాందోళనలే వారిని సమ్మెలకు దించుతున్నాయి.ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి అలా వుంటే ప్రైవేట ఆస్పత్రులు కొన్ని తమ డాక్టర్లను రక్షించుకునేందుకు రక్షణ వల యాలను ఏర్పాటు చేసుకున్నాయి. బౌన్సర్లను నియమించు కున్నారు. ప్రభుత్వ అనుమతితో నియమించారా లేక వారికై వారు నియమించుకున్నారా అనేది వేరే విషయం. అక్కడ వారి అవసరం వారిది. ఇక ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారుల, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజు ల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలుమార్గాన్ని వేయ డంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికులు ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటలు చేయాల్సిందే. 1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్ష పాలన ప్రారంభం

## ఒక్క మాట

కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859 వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్ యాక్ట్ , 1881, ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. కానీ ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికే చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మిక లోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1920లో 'ట్రేడ్ ఆఫ్ డిస్ప్యూట్ యాక్ట్' అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30 లాలాలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటు అయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టి హక్కులు అందించింది. కానీ ఆనాటి సమ్మెలు కానీ, నిరసనలకు కానీ, ధర్నాలకు కానీ ప్రజా మద్దతు ఎంతో ఉండేది. కానీ రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. మొన్న ఈ యేడాది జనవరిలో ఊహించని విధంలో ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. జనవరి మొదటివారంలో పంజాబ్‌లోని కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మోడీకి అనూహ్యపరిణామం ఎదురైంది. బహుశా భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి ఇలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠండా విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుసేనీవాలాకు వెళ్లాల్సి ఉంది. అక్కడ ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అవరోధంగా నిలిచింది. ఇరవై నిమిషాల పాటు విమానాశ్రయంలోనే వేచిచూశారు. వాతావరణం ఏమాత్రం మెరుగుపడకపోవడంతో రోడ్డుమార్గంలోనే హుస్సేనీ వాలాకు వెళ్లాలనిభావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు. ఆ రాష్ట్ర డిజిపి నుంచి రోడ్డుమార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు (క్లియరెన్స్) రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానం మరో ముప్పై నిమిషాల్లో చేరుకుంటుందన్న దశలో ప్రధాని కాన్వాయి సమీపంలోని వంతెనపైకి చేరుకున్నది. ఆ సమయంలో ఆకస్మాత్తుగా వందమందిపైగా రైతులు ఆ మార్గాన్ని దిగ్బంధించారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పదిహేను, ఇరవైనిమిషాలు రోడ్డుపైనే వేచి చూసిన ప్రధాని తిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దు చేసుకొని తిరిగి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగా స్పందించింది. ఇప్పటి వరకు దర్యాప్తు ఏమైందో, ఎవరిపై చర్యలు తీసుకున్నారో తెలియదు. ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్య తరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది.

# జి20.. శాంతిని సాధించగలదా?

కనుమ ఎల్లారెడ్డి

జి 20 దేశాల కూటమి అతిపెద్ద కూటమి. ఇందులో అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలు ఉన్నాయి. వీటిలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా,ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, టర్కీ,బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ ఉన్నాయి. దీనిలో భారత్, టర్కీ, మిగిలిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. ఈ కూటమిలో అత్యంత ధనిక దేశం అమెరికానే. ఇటీవలే జి-20 దేశాల సదస్సు ఇండోనేషియాలో జరిగింది. ఇండోనేషియా రాజధాని బాలిలో జి-20 దేశాలు కొలువు తీరాయి. జి.-20దేశాలు ఒక హోదాలో పోటీపడతాయి. కాని నిర్ణయాలు ఎంతవరకు అమలు అవుతాయో చెప్పలేం. వివిధ నాయకుల ప్రసంగాలు వింటుంటే ఈ సదస్సు సహకారం బాగుందేమో అనిపిస్తుంది. అయితే ఈ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌రాకపోవడం పెద్దలోటు. ముఖ్యంగా భారత్, చైనా, అమెరికా దేశాల ప్రసంగాలే ఆలోచించదగ్గవిగా ఉన్నాయి. మిగతా దేశాలు ఐక్యతతో జి-20 విధానాలు అన్నీ అమలు పరుస్తాం అని ఉద్ఘాటించారు బాగానే ఉంది. అయితే తొమ్మిది నెలలుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై కేవలం భారత్ ఒక్కటే గళం విప్పింది. తన అభిప్రాయాన్ని దృఢంగా చెప్పింది. మిగతా దేశాలు యుద్ధం పరిసమాప్తి కావాల్సిందేననే తీర్మానించాయి. ఇక్కడ చైనాపోకడ నమ్మేటట్టుగా లేదు. అంతర్జాతీయ సహకారం ఉండాలని నినదించడం మంచిదే కానీ ఆచరణలో ఎక్కడ? అందరితో మంచి సంబంధాలు, పరస్పర సహకారం కొనసాగించడం మా లక్ష్యం అని చెబుతూనే ఇరుగుపొరుగు దేశాలపై విషం చిమ్మడం దానికి అలవాటే. జి-20 సదస్సులో చైనా పిలుపు ఎవరు పట్టించుకోలేదు. ఎందుకంటే చైనా ఒకటి చెప్పి మరొకటి చేస్తుందని సభ్య దేశాలకు తెలుసు. సదస్సులో పర్యావరణ పరిరక్షణకు అందరూ బద్ధులు కావాలనే అభిప్రాయంగా ఉంది. అదే కోవలో రష్యాని భారత్ తప్ప ఏ దేశం హెచ్చరించకపోవడం, యుద్ధాన్ని మనమంతా ఆపాలని ఉక్రెయిన్,రష్యా శాంతి అవలంభించాలని గట్టిగా దృఢంగా పిలుపు ఇచ్చి ఉంటే బాగుండేది. జి-20 సదస్సు అంతా కేవలం మొక్కుబడిగా సాగినట్లు ఉంది. ఒక్కో దేశం ఒక్కో అభిప్రాయాలను వెలువరించాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం బైటపడుతోందని, కరోనా సమయంలో



దేశాలు ఆర్థిక అస్థిరత పొందాయని వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు బాగానే ఉంది. అయితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధక్రీనీడలు అలుముకున్నాయి. ప్రపంచం వినాశకర రీతిలో పయనిస్తోందని చెప్పాయేకాని, యుద్ధం ఆగాలని చెప్పలేదు. భారత్ ఒక్కటే నేటి యుగం యుద్ధాలదికాదు అని పుతిన్ హితవు పలకడం దానికి విశేష ప్రాధాన్యత లభించడం గొప్ప విషయం. అసలు జి-20 దేశాలన్నీ యుద్ధాన్ని గర్హించి ఉంటే బాగుండేది. జి-20లో ఇది అత్యంత ప్రాధాన్యమైన విషయం. మిగతా దేశాలు పర్యావరణ పరిరక్షణకు నినదించాయి. పర్యావరణానికి తమవంతు కృషి కొనసాగిస్తామని జి-20 దేశాలు ఐక్యంగా ప్రకటించాయి. బైడెన్ మాట్లాడుతూ ఏ దేశంతో పోటీ అయినా అది ఆరోగ్య పరంగా సాగాలని, సంక్షోభానికి దారితీయకూడదని ఉద్ఘాటించారు. ప్రచ్ఛన్నయుద్ధం అనేది నేటి కాలానికి తగదని దేశాలు సూటిపోటి మాటలు విసురుకోకుండా ఐక్యంగా ఉండాలనేదే మా అభిమతం అని బైడెన్ చెప్పినా అది ఒక నీటిమూటగా ఉంది. కానీ సరైన స్పందన లేదు. సదస్సులో నాయకులు చెప్పిన మాటలు ఎంత వరకు అమలు అవుతాయో చూడాలి. కేవలం సదస్సు ఆర్భాటంగా జరిగితే దానికి విలువ ఉండదు. బాలిలో ఎక్కువగా భారత్ చెప్పిన అంశాలే కీలకమైనవి. ఆహార భద్రత, ఎరువుల కొరత, ఉగ్రవాదదాడులు వీటికి దేశాలు అన్నీ మద్దతు ప్రకటించడం ముదావహం. భారత్ ఎప్పుడూ ఏ దేశాన్ని ఆక్రమించాలని, దాడులు చేయాలనే ఆలోచనలతో ఉండదని శాంతి భారత్ లక్ష్యం అని దానికి కట్టుబడి ఉంటుందని, ఆ మాట అలుసుగా తీసుకొని దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, గట్టిగా హెచ్చరించి, పరోక్షంగా చైనాకు చురకలు అందించింది. దేశాల సార్వభౌమాధికారం కాపాడటంలో భారత్ ముందువుంటుందని చెప్పింది. వచ్చే యేడాది జి-20 అధ్యక్ష బాధ్యతలు భారత్ స్వీకరించడంలో గురుతర బాధ్యత ఉందని అన్ని దేశాలతో సమన్వయంతో ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని భారత్ వక్కాణించింది. ఈ దిశలో బైడెన్ మాట్లాడుతూ నాయకుడు మంచి ఉత్తమ రాజనీతిజ్ఞుడు అయితే ఆ దేశం ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించి వాటికోసం కృషి చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ప్రతిదేశం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉంది. వీటికి పరిష్కారం ఆలోచించాలి. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి అని సభ్యదేశాలు ఒకే మాటమీద నిలబడిఉంటే బాగుండేది. ఈ దిశలో భారత్ ఒక్కటే యుద్ధం ఆగాలని చెప్పడంచూస్తే భారత్‌కు ఉన్న తెగువ,ధైర్యం ఇతర దేశాలకు లేదా అనే సమస్య ఉత్పన్నమవుతోంది. బాలి సదస్సుమొక్కుబడిగా ఉంటే తదుపరి జి-20 దేశాల సదస్సుకు భారత్ నాయకత్వం ఓ విజయ సూచికగా ఉంటుంది. ●

# ప్రజావాక్కు

## అనర్హులకు పథకాల అమలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో అధికభాగం సంక్షేమ కార్యక్రమాలకే కేటాయిస్తున్నారు. దీంతో గతమూడేళ్లగా ప్రజల స్థితిగతులను కొంతమేర మెరుగుపడ్డాయి. అర్హులకు సంక్షేమపథకాలు అందించడంలో అధికారులు,ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారు. కానీ కొంత మేర అనర్హులు కూడా సంక్షేమ పథకాలు అందుకోవడానికి ప్రయత్నించడం జరుగుతుంది. దీంతో ఆసలైనఅర్హులకు సంక్షేమపథకాలు అందకుండా బోగస్ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి, అధికార పార్టీకి చెందిన పలుకుబడి కలిగిన వారికి అడ్డదారిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటువంటి వాటిని ప్రభుత్వంపటిష్టమైన చర్యలు తీసుకొని అనర్హులకు సంక్షేమ పథకాలు అమలు ఆపాలి. దీనిలో భాగంగా దివ్యాంగ పెన్షన్లను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దివ్యాంగపెన్షన్ల అర్హులకే అందుతున్నాయా? లేదా? అనేది ఆరా తీయనున్నారు. సంక్షేమ పథకాలు అవసరమైన వారికి మాత్రమే అందేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## పాలకులకు తగునా?

దేశ ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్రపాలకులు వేలాదిజనాన్ని బలవంతంగా బస్సులు ఏర్పాటు చేసి మరీ తరలించారు. అలా వచ్చిన జనానికి పాచిపోయిన బిర్యాని సరఫరా చేయడం, వారు తినలేక రోడ్ల మీద పారేయడం పత్రికలోచూశాం. ప్రజల నేతల సభలకు స్వచ్ఛందంగారావాలి. కానీ ఇలాభయపెట్టి, ప్రలోభపెట్టి తీసుకురావడం ఎంతవరకు సబబు? రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలనుపథకాలను రద్దుచేస్తామని బెదిరించి తీసుకురావాల్సిన అవసరం ఏముంది? ప్రధానిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఈ విధంగా ప్రజలను ఇబ్బందులపాలు చేస్తారా? ఇలాంటి తప్పుడు పనులకా ఓట్లు వేసి గెలిపించింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## టిఆర్టీకి ఆర్థికశాఖ మోక్షమెప్పుడు?

పన్నెండువేల ఉపాధ్యాయ ఖాళీలనుభర్తీచేస్తామని పదేపదే ప్రకటనలు ఇచ్చినప్రభుత్వం టెట్‌ముగిసి ఐదునెలలు పూర్తి అయినా టిఆర్టీ నోటిఫికేషన్‌కి ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం. నాలుగు లక్షల మంది అభ్యర్థులుటిఆర్టీనోటిఫికేషన్ కొరకుఎదురు చూస్తున్నారు. వివిధ ఉద్యోగాలకు అనుమతులు ఇస్తూ టిఆర్టీని పక్కన పెట్టడం సరికాదు. ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వెల్దండ, జనగాం జిల్లా

## క్యూఆర్‌కోడ్‌తో అక్రమాలు ఆగేనా?

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌లపై క్యూఆర్ కోడ్‌ను తీసుకువస్తున్నట్లు కేంద్రం కీలకనిర్ణయం తీసుకుంది. ఈనిర్ణయంతో గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, సిలిండర్లదొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చునని ప్రభుత్వంభావిస్తుంది. క్యూఆర్‌కోడ్‌ను సెల్‌ఫోన్ సాయంతో స్కాన్‌చేసి వెంటనే స్క్రీన్‌పై సిలిండర్లకు సంబంధించిన పూర్తి సమాచారం అనగా సిలిండర్ బరువు,గడువు తేదీ, పంపిణీదారుడు, డెలివరీ బాయ్ తదితర వివరాలను చూడవచ్చు. క్యూఆర్ కోడ్ విధానం అక్రమ వినియోగాన్ని కొంతవరకు అడ్డుకుంటుంది. కానీ అక్రమవినియోగాన్ని పూర్తిస్థాయిలో అడ్డుకోవాలంటే సంబంధిత అధికారులు తరచుగా దాడులు నిర్వహించి అక్రమ వినియోగదారులపై కేసులు నమోదు చేయడం, సంబంధిత సిలిండర్ల పంపిణీ చేసిన గ్యాస్ ఏజెన్సీ గుర్తింపును రద్దు చేయడం లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ద్వంద్వ ప్రమాణాలు తగదు!

అమరావతి రైతుల పాదయాత్ర నుంచి ప్రతిపక్ష నేతల పర్యటనల వరకు రాష్ట్ర పోలీసులు పలురకాల ఆంక్షలు విధించడం, అనుమతుల్లేవని కేసులు నమోదుచేయడం చూస్తున్నాం. అయితే పోలీసుల అనుమతితో,కోర్టుఆదేశాలతో చేస్తున్న యాత్రలకు, పర్యటనలకు అధికారపక్షంవారు అడ్డంకులు సృష్టిస్తుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారు. నందిగామలో ప్రతిపక్ష నేత పైకి రాళ్లు విసిరినా చోద్యంచూస్తూ, ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వక్రభాష్యాలు చెబుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలా ద్వంద్వప్రమాణాలు పాటిస్తే మూల్యం చెల్లించుకునే రోజు వస్తుంది. అప్పుడు ప్రస్తుత పాలకులు వీరిని కాపాడగలరా? బాధితులు ప్రైవేటు కేసులు పెడితే ఉద్యోగాలు కూడా పోతాయన్న వాస్తవాన్ని పోలీసులు గుర్తెరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా,రాష్ట్రవ్యాప్తంగా ఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం. ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు, వివిధశాఖాపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. గాంధీ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలు ఇలాచెప్పుకుంటూపోతే ఎందరో మహనీయులు స్వాతంత్ర్య సమరయోధులజయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తారు. మరి పూర్తిస్థాయిలో అన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలు ఉన్నాయా? అనేసందేహం అందరిని విస్మయానికి గురిచేస్తోంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పర్యావరణం

రావుశ్రీ

మానవుడి స్వార్థం చివరికి మానవుని మనుగడకే ప్రమాదం తెచ్చే పరిస్థితి కనిపిస్తోంది. హ్యూమన్ ఓవర్ నాన్-హ్యూమన్ (జంతువులు)పై చేస్తున్నస్వారి ప్రతిఫలమే పర్యావరణ వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. 'ది వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్' రిపోర్టు -2022 ప్రకారం 1970 నుంచి నేటివరకూ సుమారు 69శాతం వివిధ జంతుజాతులు అంతర్ధానం అయినట్లు తెలిపింది. దీనికంతటికి కారణం మానవుని చేష్టలే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నివాసాలు, నిర్మాణాలు,రోడ్ల విస్తరణ, రైల్వేలైన్ నిర్మాణం, పర్యాటకం అభివృద్ధి పేరుతో రకరకాల రిసార్ట్స్ నిర్మాణాలు, పారిశ్రామికీకరణ పేరుతో పలు ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించడానికి ఎన్నోవేల ఎకరాల అడవులను ధ్వంసంచేయడంతో అనేకరకాల జంతుజాలం, మొక్కలు, పక్షులు,సహజ సౌందర్య ప్రాంతాలు కనుమరుగు అవుతున్నాయి. మానవుని భవిష్యత్తు పెనుప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా శీతల దేశాలుకూడా అధిక ఉష్ణోగ్రతలతో సతమతం అవుతున్నాయి. తాజాగా కెనడా, అమెరికా దేశాల్లో ప్రజలు ఈ బాధలు అనుభవించిన సంఘటనలుచూశాం. అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో వరదలు, ఇటీవల కేరళ,తమిళనాడు, తెలంగాణాలో వరదలు, అకాల వర్షాలు చూస్తూనే ఉన్నాం. ఇక తరచూ వడివడిగా వాతావరణ మార్పులు జరుగుతున్నాయి. అప్పటికిఅప్పుడే కుంభవృష్టి వానలు, వరదలు. కాలాలతో నిమిత్తం లేకుండా ఎండలు, వర్షాలు ఇదీ నేటి ప్రపంచంలోని వాతావరణ పరిస్థితి. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం కోసం, అభివృద్ధి పేరుతో సృష్టిస్తున్న పర్యావరణ విధ్వంసం. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి పేరుతో, ఆధిపత్యం కోసం పర్యావరణ వ్యవస్థను ప్రమాదంలో పడేస్తున్నాయి. తరచూ వివిధ దేశాల మధ్యఘర్షణలు తాజాగా రష్యా,ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ దాడులు అనేక చోట్ల బాంబులవర్షం, తుపాకీ కాల్పులు, క్షిపణులు ప్రయోగం, దాడులు, పండుగలు పేర బాణాసంచా కాల్చుట, పంటపొలాల్లో మిగులు చెరకును కాల్చుట, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గువాడుట, వివిధ ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం, వాహన వినియోగం,ఎలక్ట్రానిక్ పరికరాలు వాడుట ద్వారా ఉత్పత్తి అయ్యే రేడియేషన్, ఆహార పదార్థాలు వృధా ఇటువంటి అంశాలు అన్నీ మొత్తం పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తూ భవిష్యత్తులో మానవుని, సమస్త జంతుజాలం మనుగడను ఈ భూమి మీద లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది వివిధరోగాలతో దాదాపు అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ



సమయాన్ని, ఆదాయాన్ని, డబ్బును ఖర్చుపెడుతున్న వైనం చూస్తూనే ఉన్నాం. అయినప్పటికీ, సరిదిద్దే చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండుట దేనికి సంకేతం? పౌర సమాజమా మేలుకో. నాకెందుకులే అనే సంకుచితభావాలకు స్వస్తి పలకండి. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. వెయ్యి మైళ్ల ప్రయాణం అయినా, ఒక అడుగుతో ప్రారంభం అవుతుంది అంటారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతీ ఒక్కరూ నుంచి ప్రారంభం కావాలి. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోఓటమికి కూడా ఒక కారణం. అమెజాన్ అడవులు ధ్వంసం చేయడంలో ఈయన పాత్ర ఉందని భావించుటయే. ప్రపంచంలో చాలాదేశాలు ఐ.పి.సి.సి నిబంధనలు, ప్యారిస్ ఒప్పందం అమలులో అలసత్వం వహిస్తున్నారు. కాప్ 26, ప్రస్తుతం జరుగుతున్న కాప్ 27 చేసే తీర్మానాలు పాటించాలి. ఇప్పటికే భారత్ జీరో ఎమిషన్ వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. ఎలక్ట్రానిక్ వెహికల్ (ఈ.వి) వినియోగం భారత్‌లో పెరుగుతుంది. గ్రీన్‌టెక్, డిజిటల్ వైపు వేగంగా భారత్ ప్రయాణం చేస్తుంది. సెప్టెంబర్ 17వ తేదీన నమీబియా నుంచి తెచ్చిన ఎనిమిది చిరుత పులులనుమధ్యప్రదేశ్‌లోని 'కునో' నేషనల్ పార్కులో విడుచుట ద్వారా తిరిగిభారత్‌లో అంతరించిపోయిన చిరుతలు పునఃప్రారంభం కానున్నది. శ్వేత జాతీయులు నల్లజాతీయులపై భారత్‌లో అగ్రకులాల వారు అణగారిన వర్గాల ప్రజలపై ఎలా దాడి చేస్తూ తప్పులు చేస్తున్నారో అదేవిధంగా మానవుడు పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిధ్యం కాపాడుటలో కీలకపాత్ర పోషిస్తున్న జంతువులు, పక్షులు, మొక్కలపై దాడులు చేయడం అంత అమానుషమైన అంశంగాచూడాలి. ఈ భూమి మీద మనుషులు అందరికి ఎలా జీవించేహక్కుఉందో, జంతువులు, పక్షులు, మొక్కలకు కూడా అదే హక్కు ఉంది అనే అంశాన్ని మరువరాదు. లేనిపక్షంలో ప్రకృతి ప్రకోపానికిమానవుడు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కొండలు, గుట్టలు, అడవులు నరికివేత ఆపాలి. ప్రకృతి వనరుల దోపిడీకి చెక్‌పెట్టండి. ప్రభుత్వాలు పర్యావరణ, అటవీ, వైల్డ్‌లైఫ్ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలి. ముఖ్యంగా గత 50సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ వేదికలు,చట్టాలు, పర్యావరణ వేత్తలు సూచనలు చాలా దేశాలు పెడచెవిన పెట్టారు. అందుకే నేడు అనేక దేశాలు వివిధ రకాల ఉపద్రవాలు ఎదుర్కొంటున్నాయి. మానవులు కూడా ఈ ప్రకృతిలో, పర్యావరణ వ్యవస్థలో ఎకోసిస్టంలో అంతర్భాగం అని మరువరాదు. జీవవైవిధ్యం కాపాడుటలోనే, పర్యావరణ పరి రక్షణ ద్వారానే ప్రపంచ మానవుని మనుగడ, పురోగతిఉంటుంది అని అందరూ గ్రహించుట, ఆచరించుట ద్వారానే మరికొన్ని సంవత్సరాలు ఈ మానవాళి మనుగడ సాగిస్తుందని అందరూగ్రహించాలి. ఇకనైనా అందరూ తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యం నివారణకు నిబంధనలు ప్రకారం నడు చుకొనుట సర్వ మానవాళికి శ్రేయస్కరం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు

**గుంటూరు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లస్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణాలను మంజూరు చేసిన లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించుకునేలా సచివాలయ ఉద్యోగులందరూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలోని సచివాలయం2ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రోజువారీ అందుతున్న సేవలు, సంక్షేమ పథకాలు అమలు తీరు, స్పందన అర్జీల పరిష్కారం,

## -సచివాలయ ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశం
### -ఫిరంగిపురం మండలం అమీనాబాద్ సచివాలయం-2లో ఆకస్మిక తనిఖీ



రెవెన్యూ సేవల పరిష్కారం, పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల పురోగతి గురించి సచివాలయ ఉద్యోగుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా 213 మందికి ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేస్తే, 124 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారని,మిగిలినవారు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణాలను అనుగుణంగా లే అవుట్లను సిద్ధం చేయటంతోపాటు రూ.1.80 లక్షల నగదును, ఉచితంగా ఇసుకను, రాయితీపై సిమెంట్, ఇనుము అందించటంతోపాటు డ్వాక్రా సంఘంలోని లబ్దిదారులకు పావలా వడ్డీకే కూ.35 వేల రుణాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తున్నారన్నారు. అర్హత ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, తహశీల్దార్ పద్మనాభుడు, ఎమ్డీఒ అనురాధ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



## కనులపండువగా దీపోత్సవం



లాలుపురం(గుంటూరు రూరల్), నవంబరు 18, ప్రభాతవార్తః గుంటూరు మండలం లాలుపురం వీరన్నపాలెంలోని శ్రీ శాంకరీమాత ఆలయంలో శుక్రవారం సాయంత్రం దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాని న్న జరిపారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు తోట శివశంకరరావు దంపతులచే ఆలయ ప్రధాన అర్చకులు దేవరపల్లి ప్రసాద్ పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా 'ఓం నమ :శివాయ' నామంతో ఆలయం పరిసరాలు మారుమ్రోగాయి. కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే చల్లావారిపాలెం శ్రీపుట్టలమ్మ తల్లి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవ

# మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు

**గుంటూరు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని ఓటర్ల జాబితాలో చేర్పించి, అనర్హత ఓటర్లను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తొలగించి ఆరోగ్యకరమైటన ఓటర్ల జాబితాను తయారుచేసేలా ఇఆర్వోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వం ఇఒ సెక్రటరీ ముకేష్‌కుమార్‌మీనా ఆదేశించారు.

## అర్హులందరినీ ఓటర్ల జాబితాలో చేర్చాలి
### - సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనా




శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి హాలులో ఇఆర్వోలు, ఏఇఆర్వోలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ , అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్2023పై ఇఆర్వోలు,ఏఇఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముకేష్‌కమార్ మీనా మాట్లాడుతూ, 18నుంచి19 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల నిర్వాహకులను సమన్వయం చేసుకుని ఇంటర్ ఆపై తరగతులు చదువుతున్న వారి వివరాలను అమ్మఒడి, విద్యాదీవెలన జాబితాల ద్వారా సేకరించి ప్రత్యేకక్యాంపులు ఏర్పాటుచేసి ఓటుహక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంస్థలో ఓటు హక్కుపై అవగాహన కల్పించే ఓటు ఎన్‌రోల్‌మెంట్ ఫారాలు పంపిణీ చేసి, తర్వాత వెళ్లి వాటిని తీసుకుని విచారించి ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు.. వికలాంగులు, ట్రాన్స్ జెండర్స్, హోమ్‌లెస్ పీపుల్స్, దీర్ఘకాలిక రోగులు, అనాధాశ్రమాల్లోని వృద్ధులు, సెక్స్ వర్కర్స్, గిరిజన తెగలకు ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. ఓట్ల జాబితా నుంచి పేర్లు తొలగింపులోఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, చనిపోయిన వారి పేర్లు జాబితానుంచి తొలగింపునకు మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. మరణించిన వారి పేరు జాబితా నుంచితొలగింపునకు కుటుంబసభ్యులే దరఖాస్తు చేస్తే వారి నుంచి అఫిడవిట్ తీసుకుని విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. పనులనిమిత్తం తాత్కాలికంగా కొద్ది నెలలు వలస వెళ్లినవారి ఓట్లు తొలగించరాదని , ఉద్యోగరీత్యా , పెళ్ళిళ్లు చేసుకుని వెళ్లనవారిని, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి ఓట్లను నిబంధనలు పాటిసూై తొలగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు,ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఉన్నాయి, 1970 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఎస్ఎస్ఆర్ 2023 డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకారం 17,20,572 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ రాజకీయ పార్టీలతోసమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలస్థాయిలో నవంబర్ 19, 20 తేదీల్లో డిసెంబర్3,4 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్లు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు.తెనాలి, తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల్లో ఈపీ రేషియో ఎక్కువగా , గుంటూరు పశ్చిమ , తూర్పు నియోజకవర్గాల్లో ఈపీ రేషియో తక్కువగా ఉందని వీటిని సరిచేసేందుకు ఇఆర్వోలు, ఏఇఆర్వోలు ప్రణాళిక ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్లు శేషశ్రీ, మోవిడి వాణి, ఇఆర్వోలుగా ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలిత,ఆర్డీవో ప్రభాకరరెడ్డి, నగరపాలక సంస్థ అదనపుకమిషనర్ పెద్ది రోజా, ఏఇఆర్వోలుగా ఉన్న తహశీల్దార్లు సాంబశివరావు, రిజ్వాన్, మల్లేశ్వరి, రత్నం, ప్రభాకరరారావు, సుజాత, రాంప్రసాద్, ఫణీంద్రబాబు, రవిబాబు, శ్రీకాంత్, పద్మనాభరావు,కుటుంబరావు, మంగళగిరి అడిషనల్ కమిషనర్‌హేమమాలిని రెడ్డి, తెనాలి మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు,గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస్, కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి
### పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు ప్రసన్నకుమార్



గుంటూరు, నవంబరు 18, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధిపై దృష్టిసారిం చినట్లు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎం.ఆర్.ప్రసన్నకుమార్ అన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆయన శుక్రవారం గుంటూరు అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగులకు అనుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో గ్రంథాలయాలను అభివృద్ధిచేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి గ్రంథాలయాల వారోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. జిల్లా గ్రంథా లయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ తమ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గ్రంథాలయ శాఖా సంచాలకులు తమ గ్రంథాలయాన్ని సందర్శించడం ఆనందకరమని అన్నారు. అనంతరం కళాశాల, పాఠశాలల స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల స్థాయిలో 20 జట్లు పాల్గొనగా, కళాశాల స్థాయిలో 9 జట్లు క్విజ్ పోటీల్లో పాల్గొన్నాయి. సాయంత్రం వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలను జరిపారు. కార్యక్రమంలో గ్రంథాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎస్టీయు గుంటూరు ప్రాంతీయ సమావేశం

గుంటూరు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) గుంటూరు ప్రాంతీయ శాఖ సమావేశం ఈనెల 19వ తేది శనివారం సాయంత్రం 5గంటలకు ఎస్టీయు భవన్ (కంకరగుంట) గుంటూరు నందు నిర్వహించుట జరుగుతుందని గుంటూరు ఏరియా కార్యదర్శి కొరివి అనిల్‌కుమార్,హెడ్ క్వార్టర్ కార్యదర్శి వై.శ్యాంబాబులు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా ఎస్టీయు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు,గుంటూరు జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు గేరా మోహనరావు,చందా నరసింహారావులు ముఖ్యఅతిధులుగా పాల్గొని,సంఘ నిర్మాణం-సభ్యత్వ నమోదు, ఉపాధ్యాయ వాణి పెంపుదల,ఉపాధ్యాయ-విద్యారంగ సమస్యలు, పరిష్కార మార్గాలు-పోరాట కార్యక్రమాల గురించి చర్చించటం జరుగుతుందని తెలిపారు.

## ఓటుహక్కు కోసం డిసెంబర్ నెలాఖరువరకు దరఖాస్తు చేసుకునే అవకాశం

**గుంటూరు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా 16-19 సంవత్సరాల వయసు ఉన్న వారు స్వయంగా లేదా పోలింగ్ బూత్ లెవల్ అధికారి ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వం ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా కోరారు. శుక్రవారం తాడికొండ నియోజకవర్గం పరిధిలోని ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూ పాఠశాలలోని 189వ పోలింగ్



కేంద్రాన్ని , గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి టీజే పిఎస్ కళాశాలలోని 59, 49 పోలింగ్ కేంద్రాలను ముకేష్‌కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల సంఖ్య, ఎస్ఎస్ఆర్2023 ప్రీ రివిజన్‌లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఓటర్ ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు, వికలాంగులు, ట్రాన్ జండర్స్ , హోమ్‌లెస్ పీపుల్స్ ఓటర్ల వివరాలను సంబంధిత బిఎల్‌ఓలను వివరాలు అడిగారు. బిఎల్‌ఓ రిజిస్టర్లు,ఫార్మాట్లు, ఓటు ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు కోసం అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఓటరు ఫారాలపై బిఎల్‌ఓలకు ఉన్న అవగాహన ను తెలుసుకుని సంతృప్తి వ్యక్తంచేశారు. ఓటర్ల జాబితా సవరణ, మార్పులు చేర్పులు ,చనిపోయిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై బిఎల్‌ఓలకు సూచనలు చేశారు. ఓటుహక్కు కోసం డిసెంబర్ నెల చివరి వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జనవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో చేర్చటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇఆర్వో, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ పి.రోజా,తహశీల్దార్ పద్మనాభుడు, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# రైతులకు మేలు జరిగేలా ధాన్యం కొనుగోళ్లు

**గుంటూరు, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యంకొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరగకుండా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్.శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

## అధికారులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరక్కుండా చూడాలన్నారు. వరి ధాన్యం కోతల సీజన్ ప్రారంభం అవుతున్నందున , జిల్లాలోని 150 రైతు భరోసా కేంద్రాల్లోని 60 ప్రొక్యూర్‌మెంట్ క్లస్టర్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతుల నుంచి వరి ధాన్యం సేకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. దీని నిమిత్తం కంట్రోల్ రూమ్‌ను కూడ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రబీ సీజన్‌కు ముందస్తుగా విత్తనాలు , ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రబీలో ఇ-పంట నమోదులో ఎటువంటి పొరపాట్లు జరగకూడదని హెచ్చరించారు. సమాజిక తనిఖీలో వచ్చిన ఫిర్యాదులను అనుసరించి వ్యవసాయశాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల శాఖ వారిని ముందస్తు నీటి విడుదల, కాలువల్లో కలుపు తొలగింపు కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి నున్నా వెంకటేశ్వర్లు గత మాసంలో జరిగిన సమావేశంలోని అంశాలపై తీసుకున్న చర్యల గురించి వివరించారు. మిరప పంటను వర్షాధారం నుంచి నీటి పారుదల పంటగా మార్చటానికి ప్రభుత్వానికి ప్రతిపాదన జిల్లా కలెక్టర్‌వారి ద్వారా పంపించట ంజరిగిందని తెలిపారు. ఈనె 29న పంట నష్టపరిహారానికి సంబంధించి బకాయలను , సున్నా వడ్డీ పంట రుణాల క్లెయిమ్ (రబీ 2020-21 మరియు ఖరీఫ్ 2021)( లను నేరుగా రైతుల ఖాతాల్లోకి సిఎం జమచేస్తారని తెలిపారు. ఎక్కువ ధరకు విత్తనాలను అమ్మే వారి వివరాలను తెలియపరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముందస్తుగా ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో ఈ సీజన్‌కు గాను అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. సమావేశం ప్రారంభంలో ఎపిసిఎస్ఎఫ్ డిస్ట్రిక్టు ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి ప్రకృతి వ్యవసాయంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, ఎపిఎంఐపి పీడీ వజ్రశ్రీ, సెరీకల్చర్ ఏడీ శశికళ, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, ఎల్డిఎం రాంబాబు, పౌరసరఫరాల సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.లక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

## వైద్యరంగానికి సీఎం ప్రాధాన్యం: కలెక్టర్

గుంటూరు, నవంబరు 18, ప్రభాతవార్తః రాష్ట్రంలో విద్య, వైద్యరంగానికి సీఎం జగన్‌మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గుంటూరు నగర శివారు పెదపలకలూరు పరిధి స్వర్ణాంధ్రనగర్, జన్మభూమినగర్ కాలనీలో శుక్రవారం నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంతో పాటుగా ఎస్సీ కమ్యూనిటీ హాల్, సిమెంటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్‌తో పాటుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత,నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, కమీషనర్ కీర్తి చేకూరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శాఖలో వేల సంఖ్యలో ఖాళీలన్నీ పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకే సీఎం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రారంభించినట్లు సూచించారు. గుంటూరు జిల్లాలో 49 అర్బన్ హెల్త్ సెంటర్లల్లో 32 కొత్తవి, 17 రినోవేషన్ పూర్తి చేసుకుంటున్నట్లు చెప్పారు. ఒకొక్క అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణంకు రూ.80 లక్షలు కేటాయించగా, మరొక రూ. 20లక్షలుతో ఆధునిక పరికరాలు అందిస్తున్నట్లు వివరించారు. జన్మభూమినగర్ కార్పొరేషన్‌లో విలీనమైన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కమ్యునిటీ హాల్‌ను రూ.30 లక్షలు, డ్రైన్లు, సిమెంటు రోడ్లను రూ.67లక్షలతో నిర్మించడానికి శంకుస్థాపన చేస్తున్నట్లు వివరించారు. పేద,బడుగు, బలహీన వర్గాలకుహెల్త్ సెంటర్ ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో మొత్తం 7 సెంటర్లు మంజూరు కాగా, ఇప్పటికే 6 సెంటర్లు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. సీఎం జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు తీసుకు రావడం గొప్ప విషయం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా 260 అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్క గుంటూరు నగరంలో 16 ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 13 ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ సుమయాఖాన్, సీఎంవో అండ్ హెచ్ డాక్టర్ విజయలక్ష్మి, నగరపాలకసంస్థ ఈఈ శాంతి రాజు, కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, స్మితపద్మజ, పశ్చిమ మండల తహసీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## జొన్నలగడ్డ పంచాయతీ రికార్డులు స్వాధీనం
### - నిధులు గోల్‌మాల్‌పై విచారణ

గుంటూరు రూరల్, నవంబరు 18, ప్రభాతవార్తః గుంటూరు మండలం జొన్నలగడ్డ పంచాయతీ రికార్డులను శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పంచాయతీఇంటి పన్ను చెల్లింపులకు సంబంధించి నిధులు మటుమాయం అయినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై పంచాయతీ ఉప సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డితో పాటుగాగ్రామస్థులు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డికి ఫిర్యాదు చేశారు. పన్నులు చెల్లించిన సమయంలో గ్రామస్థులకు ఇచ్చిన రసీదులో(డిమాండ్)చెల్లించిన మొత్తం వ్రాశారని, పంచాయతీ కార్యాలయం రసీదులో మాత్రం అతితక్కువ మొత్తం చెల్లించినట్లుగా చూపించినట్లు తెలిసింది. ఈ విషయంపై తగిన ఆధారాలతో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసిన కొందరు అవినీతికి పాల్పడ్డారంటూ విమర్శలు వచ్చాయి. గ్రామ కార్యదర్శులు మాత్రం పంచాయతీ గుమస్తాపై ఉన్న నమ్మకంతో పుస్తకాలపై సంతకాలు పెట్టినట్లు చెపుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎల్‌పీవో లక్ష్మణరావు, ఈవోపీఆర్‌డీ కె.శ్రీనివాసరావు శుక్రవారం గ్రామ పంచాయతీకి వెళ్లారు. పన్ను చెల్లింపులకు సంబంధించిన రసీదు పుస్తకాలు, రిజిస్టర్లను వారు స్వాధీనం చేసుకొన్నారు. అధికారుల సమక్షంలో వాటిని నిశితంగా పరిశీలించనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు ఈవోపీఆర్‌డీ విలేకరులకు తెలిపారు. రికార్డుల పరిశీలన అనంతరం వాస్తవాలు వెలుగుచూస్తాయన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN: M.A.C.T -CUM-X ADDITIONAL CHIEF JUDGE: CIY CIVIL COURT: AT HYDERABAD.
O.P.No. 2494 of 2021
Between:
Banothu Kotya and others ...Claimants,
AND
K. ChenchaRao and others ...Respondents.
To,
1. K.Chencha Rao S/o. Venkataiah, age: 33 years, Occu: Driver, R/o. H.No.5-408, Kambampadu Village, Macherla Mandal, Guntur District, A.P. State-522426.
2. Gorrela Uma Maheswar Rao S/o. Asaraya, age: Major, Occu: Business, R/o. H.No.15-1- 726, Ward No.3, Macherla Village and Mandal, Guntur District, A.P.State-522426.
Please take notice that the above named petitioner filed the above O.P. No. 2494 of 2021 against both of you and the New India Assurance Company Limited, seeking compensation. The said case is stands posted on 24-11-2022 for your appearance. Therefore you both are hereby required to be present before the Court of the Hon'ble Chairman, M.A.C.T - Cum - X Addl. Chief Judge, City Civil Court at Hyderabad on 24-11-2022 at 10.30 a.m., either in person or through an Advocate, failing which the case will be decided Ex-Parte.
//BY ORDER OF THE COURT//
P. Jagan Mohan,
V. Jagan Mohan,
Advocate
Counsel for the Petitioner

## నేడు డ్రగ్స్ నియంత్రణ అంశంపై 'అడగండి చెబుతాం' చర్చ



**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :** ప్రజల శ్రేయస్సు కోసం వివిధ అంశాలపై వారం వారం నిర్వహిస్తున్న అడగండి చెపుతాం చర్చా కార్యక్రమంలో శనివారం డ్రగ్స్ పై అవగాహన సదస్సు జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు సినీ దర్శకులు దిలీప్‌రాజా తెలిపారు. స్థానిక రత్న పార్క్ఫ్యాన్ కళ్యాణ మంటపంలో శనివారం ఉదయం 11గంటలకు మాదక ద్రవ్యాలపై జరిగే చర్చలో సంబంధిత అధికారులు సూచనలు సలహాలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రశ్నలకు 9849414384నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాల్సిందిగా కోరారు.

## వైకాపా పాలనలో అన్ని వర్గాలపై అణచివేతలే

### : తెలుగురైతు అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆరోపణ

**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలై అణచివేత ధోరణి అవలంభిస్తుందని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు టి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతిని అని చెప్పుకుంటున్న వైఎస్ జగన్మోహనరెడ్డి రైతును మరింత వెతలకు గురి చేస్తున్నాడని అన్నారు. రబీ సీజన్లో రైతును ఆదుకునే పని చేయకుండా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. అన్నంపెట్టే దేశానికి వెన్నెముక అయిన రైతును, కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై ఉందన్నారు. బాధ్యతలు విస్మరిస్తే తాము ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో తెలుగు రైతు కార్యదర్శి ముసలయ్య, తెనాలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు, కేసన కోటేశ్వరరావు, రాకేష్, గుమ్మడి ప్రసాద్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## 'బాలల సంక్షరణ బాధ్యతలను గుర్తుంచుకోవాలి'

**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :** నేటి బాలలే రేపటి పౌరులని, బాలల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.సుచిత్ర అన్నారు. శుక్రవారం తెనాలి వన్ సెక్టారు దొడ్డపనేని ఇందిర స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాలలో నేటి బాలలే రేపటి పౌరులు అన్ననానుడిపై ఆమె మాట్లాడారు. పిల్లల ఆర్థిక, సామాజిక సాంస్కృతిక, విద్య మంచి జీవన ప్రమాణాలు, ఆరోగ్యం మొదలైన బాలల హక్కులలో వ్యక్తిగత హక్కులు ఉన్నాయన్నారు. బాలలు తమ తల్లిదండ్రులతో బాధ్యతగా జీవించే హక్కులు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రేమ అప్యాయతలతో పెంచాలని ఎదుగుదలను బట్టి వారి బాధ్యతలను వారికి గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వెంకటలక్ష్మి, కె.సుందరావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## రూ.17లక్షల వ్యయంతో సైడ్‌డ్రెయిన్ నిర్మాణం

**వేమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** మండలంలోని వేమూరు గ్రామ పంచాయితీలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.17లక్షల వ్యయంతో సైడ్ కాలువ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇన్‌చార్జి ఎంపిడివో సునీత తెలియజేశారు. శుక్రవారం అందుకు సంబంధించిన శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా అందించిన నిధులతో గ్రామ పంచాయితీలో కూడా డ్రైనేజి నిర్మాణంతో పాటు వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. అందులో భాగంగా వేమూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఐదు చోట్ల సైడ్ కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, పంచాయితీరాజ్ ఏఈ మోహన్‌రావు, కార్యాలయ సిబ్బంది, ఉప సర్పంచ్ ప్రదీప్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఓటర్ల నమోదుకోసం నేడు,రేపు స్పెషల్ డ్రైవ్

**వేమూరు, నవంబర్ 18, ప్రభాత వార్త :** 18సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు నమోదుకు చేసుకొనేందుకు శని, ఆదివారాల్లో ఆయా పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని వేమూరు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారి జె.శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. వేమూరు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కొత్త ఓట్ల నమోదుతో పాటు సవరణలు తొలగింపులకు అవకాశం కల్పించబడిందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్లు చేర్పులు, మార్పులు గురించి సంబంధిత ఫారాల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని ఎలక్ట్రోరల్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## గ్రంథాలయాల ద్వారా పాఠకులకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది

**కొల్లిపర,నవంబరు 18 ప్రభాతవార్త:** గ్రంధాలయాల ద్వారా పాఠకులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు గణేష్ పేర్కొన్నారు.శుక్రవారం 55 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సమాజానికి విజ్ఞానాన్ని అందించడంలో గ్రంధాలయాల పాత్ర ఎంతో ఉందన్నారు.లైబ్రరియన్ సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మున్నంగి, తూములూరులో 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు జరిగాయి.మున్నంగిలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు,అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగసాంబశివనాయక్ మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే గ్రంధాలయాలకు వెళ్ళి పుస్తక పఠనం చేయటం ఎంతో మంచిదన్నారు.తూములూరు రికార్డు అసిస్టెంటు సత్యమ్మ మాట్లాడుతూ గ్రంధాలయంలో అమూల్యమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని గ్రామస్తులు సద్వినియోగించుకోవాలన్నారు.ఆయా కార్యక్రమాలలో మున్నంగి సర్పంచ్ వేమూరు దీనమ్మ,తూములూరు ఉప సర్పంచ్ మద్రెడ్డి బ్రహ్మారెడ్డి,పాఠకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



కొల్లిపరలో హైస్కూల్‌లో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## వరికోతలు సమయంలో రైతులు తగు జాగత్తలు పాటించాలి

**కొల్లిపర,నవంబరు 18 ప్రభాతవార్త:** వరికోతలు కోసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని డిడిఏ రామాంజనేయులు పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చివలూరు,కొల్లిపర గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ వరికోతల సమయంలో పొలంలో పూర్తిగా నీరు లేకుండా చూసుకోవాలన్నారు.రెండవ పంట వేసే సమయంలో భూమిలో తేమ అనువుగా ఉండేవిధంగా చూడాలన్నారు.ఏడిఏ వెంకట్రావు మాట్లాడుతూ జొన్న,మొక్కజొన్న సాగు చేసే రైతులు తప్పనిసరిగా మెలుకువలు పాటించాలన్నారు.విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా రశీదు పొందాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయాధికారులు కె.రాజేంద్రకృష్ణ, కె.సుధీర్,రవితేజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### - తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ విధుల్లో పాల్గొనాల్సిందేనని, సక్రమంగా విధుల నిర్వహించనివారిపై కమిషన్ చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోదని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ హెచ్చరించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో పట్టణ, రూరల్ పరిధిలోని బిఎల్వోలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19,20తేదీలలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఓటర్ల క్లెయిములను స్వీకరించడం జరుగుతుందన్నారు. బిఎల్వోలు వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో తప్పనిసరిగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్ల జాబితాతో ఇంటింటి సర్వే చేపట్టి, తద్వారా 17సంవత్సరాలు దాటిన వారు ఎంతమంది ఓటు నమోదు కోసం దాఖలు చేశారన్న విషయాన్ని పరిశీలించాలన్నారు. 18-19వయస్సు, 20-29,30-39,40-49ఆ విధంగా 70-79ల గ్రూపుల వారు మరియు 80సంవత్సరాలు వారు ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఎంత మంది ఉన్నారన్న సమాచారం సేకరించాలన్నారు. మొత్తం ఓటర్లలో మగ, ఆడ,టిజి ఓటర్లు ఎంతమంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు ఎంతమంది ఉన్నారన్న అంశాలపై బిఎల్వోలు రిజిష్టర్ తయారు చేయాలన్నారు. మరణించిన, డూప్లికేట్, పర్మినెంట్ మైగ్రేషన్ ఓటర్లను గురించి సదరు ఓట్లను నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండ్లి అయి వేరే ఊరులోని అత్తగారింటిలో నివశించే ఓటర్లను గుర్తించి, సదరు ఓట్లను నిబంధనల మేరకు తొలగించే ప్రక్రియ చేపట్టాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్(ఎన్నికలు)సివిఎల్ ఫణికుమార్, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



బూత్‌లెవల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ తదితరులు

## ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలి

### - డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించడం ద్వారా ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించవచ్చని, తద్వారా విధులు నిర్వహించడం సులభమవుతుందని తెనాలి డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను కలయతిరిగి పరిసరాల పరిశుభ్రతను చూశారు. స్టేషన్‌లో ప్రజలకు ఎలాంటి సేవలందిస్తున్నారన్న అంశాలపై ఆరా తీశారు. కేసుల్లో పురోగతి సాధించే విధంగా పోలీసులు ముందుకు సాగాలన్నారు. పోలీసులతో పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రభాకరరావు, ఎస్సై సత్యనారాయణ తదితరులున్నారు.




పోలీసులకు సూచనలు చేస్తున్న తెనాలి డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్

## ఘనంగా సహకార వారోత్సవాలు

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ది చింతలపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఛైర్‌పర్సన్ మారుపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022-23సంవత్సరానికి ఎల్‌టి గొర్రెల లోన్స్ ఏడుగురు రైతులకు రూ.56.25లక్షలు, ఎస్టీ అదర్స్ సీసీ లోన్స్ 93మంది రైతులకు రూ.6,66,65000, ఎస్ఎఓ క్రాప్ లోన్స్ 32మంది రైతులకు రూ.31.70లక్షలు వెరశి రూ.7,54,60,000 ఇవ్వడం జరిగిందన్నారు. ఇవిగాక ఎరువుల ద్వారా రైతులకు 60మెట్రిక్ టన్నుల డిఏపి, 20-20-13 30మెట్రిక్ టన్నులు నాణ్యమైన ఎరువులను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, సొసైటీ సీఇఓ వాక వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



## కౌమార దశపై విద్యార్థులకు అవగాహన అవసరం

### - ఐసిడియస్ సూపర్ వైజర్ పద్మజ

**పొన్నూరు, నవంబర్ 18,ప్రభాతవార్త:** విద్యార్థులకు కౌమారదశపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడియస్ సూపర్‌వైజర్ యు.పద్మజ సూచించారు. స్థానిక నేతాజీనగర్‌లోని మునిసిపల్ హైస్కూల్‌లో బాలల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. కౌమారదశలో మనస్సు చాంచల్యం చెందుతుందని, ఈ వయసులో మనస్సును మన అదుపు ఆజ్ఞల్లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కౌమారదశకే ఒడిదుడుకుల దశ అని కూడా పేరుందన్నారు. బాలికలకు విద్యపై దృష్టిసారించి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. జీవన నైపుణ్యాలు, బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి.వీరలక్ష్మి, సిహెచ్ కుమారి, కె.కుసుమకుమారి, ఏఎన్ఎం, ఆషావర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ యు.పద్మజ

## పోటీతత్త్వంతో విద్యార్థులు ముందుకుసాగాలి

**కొల్లూరు, నవంబరు 18, ప్రభాతవార్త:** స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి వై రాంబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాలలో కొల్లూరు సబ్ రిజిస్ట్రార్ షేక్ పర్వీన్ బాబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ రిజి స్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్త్వం అలవర్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సబ్ జూనియర్స్‌కు వారికి నచ్చిన చిత్రాలు, జూనియర్ విద్యార్థులకు ప్రకృతి దృశ్యం, సీనియర్ విద్యార్థులకు జలవనరుల సంరక్షణ అనే అంశాలపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా జిల్లాపరిషత్ బాలికోన్నతపాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు డి రాజ్యలక్ష్మి, జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు టైటాస్, భవానీలు ఉన్నారు.



## అమిరినేని సాంబశివరావు కుటుంబానికి పలువురి పరామర్శ

**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :**

జిడిసిసి బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి సంఘ సేవకులు ఇటీవల సర్వస్థులైన స్వర్గీయ అమిరినేని సాంబశివరావు కుటుంబాన్ని శుక్రవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. స్థానిక జెఎంజె కళాశాల సమీపంలో ఆయన స్వగృహంలో సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబశివరావు కుటుంబ సభ్యులను ప్రవాస భారతీయులు అమిరినేని వెంకటేశ్వర్లు (బుల్లి), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్‌సాగర్, వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.సుబ్బారావు, జర్నలిస్టులు ప్రేమ్‌కుమార్‌లు పరామర్శించారు. సాంబశివరావు కుమారుడు, ప్రవాసాంధులు, అమిరినేని ప్రసాద్, భార్య ఉషాకుమారి, కుమార్తెలు శ్రీదేవి, శ్రీలతకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంస్మరణ కార్యక్రమంలో పాములపాటి మల్లిఖార్జునరావు, శ్రీధర్, మధుసూధనరావు, అమిరినేని రామలింగేశ్వరరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, రజనీ, శ్యామల, సాహితీ, సాత్విక తదితరులు పాల్గొన్నారు.



## భార్యను హత్యచేసిన నిందితుని అరెస్టు

### -హత్యకు ఉపయోగించిన కత్తి, వాహనం స్వాధీనం : డిఎస్పీ వెల్లడి

**తెనాలి, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఈనెల 17వ తేదిన స్థానిక గాంధీనగర్‌లో స్వాతి బ్యూటీ పార్లర్ నడుపుతున్న నాజరుపేటకు చెందిన కాకర్ల స్వాతి హత్య కేసులో నిందితుడు, ఆమె భర్త కాకర్ల వెంకట కోటయ్యను తెనాలి డిఎస్పీ కె.స్రవంతిరాయ్ శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతి అక్రమ సంబంధం కలిగి ఉందనే అనుమానంతో ఆమెను కొట్టి హింసిస్తుండేవాడని, ఈ క్రమంలో స్వామి వాళ్ళ అమ్మనాన్న వద్దకు వెళ్ళిపోయిందన్నారు. ఘటనకు వారం క్రితం కోటయ్యచ స్వాతి తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి ఇక మీదట అలా చేయనని, బతిమాలుకుని ఇంటికి తీసుకొచ్చాడన్నారు. కానీ అతనిలో మార్పు రాకుండా ఆమెను అలాగే వేధిస్తున్నాడని, ఈనెల 15న తేది రాత్రి 11గంటల సమయంలో స్వాతిని కొట్టి హింసిస్తుండగా ఆమె తన తండ్రికి ఫోన్ చేసింది. ఆమె తండ్రి స్వాతి వద్దకు వచ్చి ఆమెను తన వెంట తీసుకువెళ్ళాడని అన్నారు. రెండు రోజుల నుండి చెంచుపేటలోని తండ్రి వద్ద నుండే బ్యూటీ పార్లర్‌కు వస్తుందని, తిరిగి తన తండ్రి నివాసం ఉండే చెంచుపేటలోని ఇంటికి వెళ్ళి వస్తుందన్నారు. 17వ తేదిన మృతురాలు తన బ్యూటీ పార్లర్‌లో ఉండగా భర్త వచ్చి నువ్వు ఇక మారవా అంటూ, తాను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో భార్యపై దాడి చేసి ఆమె గొంతు, మెడ మీద, తల మీద ఇంకా మిగిలిన అవయవాల మీద దాడి చేసి చంపి తన వెంట తెచ్చుకున్న పూలదండను ఆమెకు వేసి, అక్కడి నుండి తన పిల్లల వద్దకు వెళ్ళి మీ అమ్మను చంపేశాను మీరు జాగ్రత్తగా ఉండండి అని చెప్పి, ఆరో వార్డు విఆర్ఓ వెంకట రమణ వద్ద హాజరైపై విషయాలు చెప్పి అతని ద్వారా పోలీసులకు లొంగిపోయినట్లు డిఎస్పీ స్రవంతిరాయ్ తెలిపారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడు ఉపయోగించిన కత్తిని, స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని కేసు దర్యాప్తు చేసి, వెంకట కోటయ్యను కోర్టులో హాజరు పెడతామన్నారు. సమావేశంలోలో టూటౌన్ సిఐ ఎస్.వెంకట్రావు, ఎస్.ఐ.శివరాం, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వాలను కూల్చివేస్తాం: 'కేసన'

**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :** ఇడబ్ల్యూఎస్ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019లో పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణ చట్టం చెల్లుతుందని, ఈనెల 7వ తేదిన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాము గర్హిస్తున్నామని, బీసీలకు అన్యాయం జరిగితే ప్రభుత్వాలను కూల్చివేస్తామని, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం తెనాలిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాల ప్రాతిపదికన జనాభా గణ జరిగే దేశంలో ఎంతో మంది బీసీలు ఉన్నారని, ఎంత మంది దారిద్ర్య రేఖకు దిగువ



ఉన్నారో వాస్తవ లెక్కలు బయటపడతాయన్నారు. జనాభా ప్రాతిపదికన 27శాతం ఉన్న రిజర్వేషన్లను 50శాతం పెంచాలని, వివిధ రాజకీయ పార్టీలు, బహుజన సామాజిక వర్గాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నాయనేది గుర్తించాలన్నారు. జనాభాలో ఆర్థికంగా బలహీన వర్గాల శాతం ఎంత ఉందో తేల్చేందుకు ఎస్ఆర్ సింహా నేతృత్వంలో కమీషన్ నియమించిందని, 2010లో ఈ కమీషన్ సమర్పించిన నివేదిక ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న కుటుంబాల వార్షిక ఆదాయం, పన్ను పరిమితి వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించాలని, 31.7కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నారన్నారు. వీరిలో ఓ బీసీల జనాభా 13.86 కోట్లు, ఎస్సీల జనాభా 7.74కోట్లు, ఎస్టీ జనాభా 4.25కోట్లు, 25.85కోట్లు రేఖకు దిగువన జీవిస్తున్న జనాభాలో వీరు 81.5శాతం ఉన్నారన్నారు. దేశ జనాభాలో 30శాతం అగ్రకులాల వారు వీరిలో 18శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని, వీరు 5.4శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించటం భావ్యమా అని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన నాయకుడు కుమ్మరి క్రాంతికుమార్ మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీల ఆర్థి అభివృద్ధికి వారిలో విద్య అవసరాలతో పాటు వారి అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆ విధంగా దోపీడికి గురి కాకుండా వారికి సామాజిక న్యాయంల అన్యాయం జరగకుండా చూడాలన్నారు. 1975లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ పిఠికలో సామ్యవాదం అనే పదం జోడించడం జరిగిందని, దీని అర్థం బలహీన వర్గాల వారిని సామాజిక జీవన స్రవంతిలోనికి తీసుకురావడానికి ప్రభుత్వాలు చట్టాలు చేయాలి కానీ అగ్రవర్ణాల వారికి ఆర్థిక వెసులుబాటు అనే ముసుగు తొడిగి నిజమైన వెనుకబడిన వారికి మొండిచేయి చూపించడం రాజ్యాంగం మౌలిక సూత్రాలను విస్మరించడమేనన్నారు. 1973 కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు చరిత్రలోనే 13మంది జడ్జీలు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెపుతూ పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నదని, కానీ రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు దెబ్బ తినకూడదని పేర్కొన్నదని అన్నారు. అయితే ఇపుడు ఇచ్చిన ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు రాజ్యాంగం మౌలిక లక్ష్యాలను దెబ్బతీసునందన్నారు. ఈనెల 21న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట తమ నిరసన వ్యక్తం చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్, నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ వేమూరి కృష్ణ, యూత్ ప్రధాన కార్యదర్శి కొల్లు హనుమంతు, తెనాలి పట్టణ, మేదర అధ్యక్షులు నాగమోహన్, మల్లంపల్లి భీష్మ, పాములు, తదితరులు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రంగస్థల సీనియర్ కళాకారుడు రెడ్రౌడు జగన్మోహన్‌రావుకు సత్కారం

**తెనాలి, నవంబర్ 18, ప్రభాత వార్త :** శకపురుషుని వత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెమ్మసాని ధియేటర్లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు నేడు శుక్రవారం టైగర్ చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 200మంది పైగానే హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారుని సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారుడు రెడ్రౌతు జగన్మోహనరావును తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ బాషా, పఠాన్ నాగూర్, షేక్ జిలాని, పసుపులేటి నరేంద్ర, షేక్ అమానుల్లా, షేక్ అహ్మద్, దానబోయిన క్రువేన సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, ఆరాధ్యుల ఆదినారాయణ, సోమవరపు సాంబశివరావు, దేవిశెట్టి భాస్కర్, నల్లూరి శ్రీనివాస్, మందరపు శ్రావణ్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధి వైకాపాతోనే సాధ్యం: ఎమ్మెల్యే పీఆర్కే

**వెల్దుర్తి, నవంబరు 18 ప్రభాతవార్తః** రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శిరిగిరిపాడులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాధి రూపాయలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ప్రపంచ దేశాలు ఈ అభివృద్ధిని చూపి ప్రశంసిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజలు నీరాజనాలు పడుతున్నారని, తమకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరూ పొందిన లబ్ధిని వివరించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కే వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో తాడి వెంకటేశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, లచ్చిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయటానికి పోటీలు దోహదం'

**దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయటానికే వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు దుర్గి శాఖా గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారిణి మాచర్ల మెర్సీ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, పరుగు పందాలు, బాలికలకు ప్రత్యేకంగా త్రాడు పోటీలను నిర్వహించారు. పోటీలలో జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులతో పాటు ఎపి మోడల్‌స్కూల్, కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయం, సెక్రెడ్ హార్ట్ హైస్కూల్, శ్రీహర్ష, సాయితేజ, బ్రిలియంట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



# విపిసౌత్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**విజయపురిసౌత్, నవంబర్ 18 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ వి.వీరనంది, సెక్రటరీ అలుమ్ని సాగర్ పరివార్, చొక్కా లింగం, సెక్రటరీ వి.జి.ఏ.మల్లిఖార్జునరెడ్డిలు హాజరయ్యారు. వారికి సెంట్రల్ పబ్లిక్ వర్కర్స్ డిపార్ట్‌మెంట్ ఈఈ కళాశాల ప్రిన్సిపాల్ స్వాగతం పలికారు. మొదటగా సరస్వతిదేవి విగ్రహానికి పూజలు నిర్వహించి రవీంద్రభారతీ వేదికపై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇదే కళాశాలలో చదువుకొని చాలా మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని, అలాగే కళాశాల ఉన్న డిజిటల్ తరగతిని, మంచినీటి ప్లాంట్, వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.కోటి నగదును విరాళంగా అందజేశారు. మిత్రులు అలుమ్ని బృందం, మల్లిఖార్జునరెడ్డిలు మాట్లాడుతూ ఈ కళాశాల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగి ఉందన్నారు. ఈ కళాశాలలో నేను చదువుకోవడం ఆ దేవుడు నాకు ఇచ్చిన బహుమానంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా ఒక మంచి ఉన్నత స్థానం సాధించటం ఖాయం అన్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు విద్యార్థులు చప్పట్లతో హోరెత్తించారు. అనంతరం సాంస్కృతిక నృత్యాలతో అందరిని అలరించారు. బాలల దినోత్సవం సందర్భంగా పలు రకాల ఆటల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సుజాత సొంత నిధులతో కంపచెట్ల తొలగింపు

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డు పరిధిలో పోలిరెడ్డిపాలెం నుంచి మదర్ తెరిస్సా కాలనీకి పోవు రోడ్డు ప్రక్కన కంపచెట్లు విపరీతంగాపెరిగిపోయి ఉన్నాయి. ఆ కారణంగా వాటిలో విషపూరితమైన పాములు చేరి గృహాలలోకి వస్తున్నాయి. దీనితో వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఆ చెట్లను తొలగించమని మున్సిపల్ అధికారులకు వార్డు కౌన్సిలర్ జంగా సుజాత వినతిపత్రాలు అందించినా వారు స్పందించలేదని ఆమె తెలిపారు. దీనిని పురస్కరించుకొని కౌన్సిలర్ జంగా సుజాత తమ స్వంత నిధులు 10వేల రూపాయిలు వెచ్చించి జెసిబి సహాయంతో వార్డులోని కంప చెట్లను శుక్రవారం తొలగింపచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు జంగా వినాయకరావు, ఆరెకట్ల త్రివేణి, షేక్ నాగూర్‌మీరావలి, రమావత్ దుర్గానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు 'జనసేన' నేత బాలాజీ పరామర్శ

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసైనికుడు సాయి దుర్గ విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగాశుక్రవారం జనసేన నాయకుడు పెంటేల బాలాజి ఆసుపత్రికి వెళ్లి సాయిదుర్గాను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాలాజితోపాటుపార్టీ నాయకులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, ముద్దా యోబు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# డిబెట్‌లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు

**యడ్లపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంథాలయం 55వ జాతీయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం విద్యార్దులకు డిబెట్ పోటీలను నిర్వహించటం జరిగిందని గ్రంథాలయాధికారి సిహెచ్ అంజమ్మ తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని పోపూరి సుబ్బారావు విజ్ఞాన భవనము నందు ఈ పోటీలను నిర్వహించామని, ఇందులో వివిధ స్థానిక పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్దులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయిని ప్రీతి సిస్టర్, యూత్ లీడర్ వంశీ, పాఠకులు కిన్నెర నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పన్నుల శాఖ కార్యాలయంలో సమావేశం

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఆదాయపు పన్నులశాఖ సహాయ అధికారి శుక్రవారం కార్యాలయ ఆవరణలో ట్రేడ్ మీటింగ్‌ను నిర్వహించారు. ట్రాన్స్‌పోర్టు ఏజెంట్లతో అసిస్టెంట్ కమిషనర్ కొత్త భవాని మాట్లాడారు. సర్క్యులర్ నోటిఫికేషన్ ఆదేశాల ప్రకారం వివరాలు తెలియజేశారు. ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు ఎగుమతి, దిగుమతికి సంబంధించిన లావాదేవీల వివరాలను పుస్తకాలలో తెలియజేయాలన్నారు. సిజిఎస్‌టి ఇచ్చిన పట్టికలో నెలవారీగా వివరాలను గడువు తేదీలోపు సమర్పించాలని అసిస్టెంట్ కమిషనర్ కొత్త భవాని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పిన్నెల్లి కృష్ణారెడ్డి, పున్నారెడ్డి, శిద్దాబత్తుని వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పేదలకు అండగా వైకాపా పాలన : ఎమ్మెల్యే 'బొల్లా'

**బొల్లాపల్లి, నవంబర్18, ప్రభాతవార్త:** కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న పార్టీ వైకాపా అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కనుమలచెరువు, బ్రిడ్జి తండా, సంగం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా ఆయా గ్రామాల్లోని ప్రతి వీధిలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో తమకు ఎలాంటి లోటు లేదని, పథకాలు సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తెలియజేశారు. బొల్లా మాట్లాడుతూ పేదలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలు వైకాపా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బత్తి గురవయ్య, జెడ్పిటిసి భీమిలి కృష్ణనాయక్, మండల వైకాపా కన్వీనర్ రాజయ్య, గుంటూరు జిల్లా సొసైటీ డైరెక్టర్ గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పాలి

## : మాజీ ఎమ్మెల్యే జీవి

**వినుకొండ, నవంబర్18, ప్రభాతవార్త:** ప్రజలపై పన్నులు వేసి దోపిడి చేస్తున్న వైకాపాకు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని జాలలపాలెం గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీ.వీ హాజరుకాగా ఆ గ్రామ ప్రజలు, మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందన్నారు. ప్రజలపై నానా విధులుగా పన్నులు వేసి దోచుకునేందుకే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇటువంటి రాక్షస పాలన గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వ్యక్తిగత సంపాదన కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో రోడ్లు వేయలేక పోయారని, సైడు కాలువలు నిర్మించలేదన్నారు. వైకాపా పాలన అత్యంత దారుణంగా ఉందని, వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, మద్దుకూరి రామబ్రహ్మం, కర్నాటి వెంకటరెడ్డి, మాదాల చిరంజీవి, యాదగిరి రామయ్య, యారంరెడ్డి అంజిరెడ్డి, భవనం పేరిరెడ్డి, చల్లా ప్రసాద్, కానాల వెంకటేశ్వరెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.



# వల్లెపు చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** పట్టణ శివారు ప్రాంతంలోని వల్లపు చెరువు ప్రాంతాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వల్లపుచెరువు ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్‌శాఖ వల్లెపుచెరువు అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. చెరువు ప్రాంతం పూర్తిగా సుందరీకరిస్తామన్నారు. చెరువు చుట్టూ వాకింగ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సంబంధితశాఖ అధికారులకు సూచనలు చేశామన్నారు. అదే విధంగా చెరువు చుట్టూ బోటింగ్, లైటింగ్ ఏర్పాటుకు సంబంధించి ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో చర్చించామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



# చంద్రబాబునాయుడుకు ఇదే చివరి ఎన్నిక

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడుకు ఇదే చివరి ఎన్నిక అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. 8వ వార్డులో పర్యటించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు ప్రజల నుండి సానుభూతి పొందేందుకు ఇదే తన చివరి ఎన్నికలు అని, తనను గెలిపించాలని ప్రజలను వేడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపిని గెలిపించకపోతే తనకి చివరి ఎన్నికలు అంటూ ముసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జనసేన, బిజెపి కలిసి పోటీ చేసే అంశం దాదాపుగా ఖరారు కావడంతో చంద్రబాబునాయుడుకు నిద్ర పట్టడం లేదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే పోయిన ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా రావని చంద్రబాబునాయుడు భయపడుతున్నారని తెలిపారు. తన స్థాయిని తానే దిగజార్చుకుంటూ రాజకీయాలలో మరింతగా దిగజారిపోతున్నారని విమర్శించారు. మూడేళ్ళ సిఎం జగన్ పాలన గొప్పగా ఉండటంతో ప్రతిపక్షాలకు ఏమి అంతుచిక్కడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు

# ఎన్ఇసి కళాశాలకు ఐబిఎం అవార్డు

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు బహుళజాతి సంస్థ ఐబిఎం అవార్డు లభించింది. ఈ అవార్డును శుక్రవారం ఐబిఎం డైరెక్టర్ సుహాసిని నెల్లూరులో చక్రవర్తికి అందజేశారు. 131 కళాశాలలు ఐబిఎం నిర్వహించిన ఛాలెంజింగ్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగిందన్నారు. పోడింగ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర అంశాలలో ప్రతిభ చూపిన ఐదు కళాశాలల్లో ఎన్ఇసి కళాశాల ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ కళాశాల అనుసరిస్తున్న వైవిద్యమైన విద్యాబోధన పద్ధతుల ద్వారా రాష్ట్రంలో టాప్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటిగా కొనసాగుతుందన్నారు. వివిధ పరిశ్రమలతో అవగాహన ఒప్పందం కలిగి నైపుణ్యమైన కోర్సులను విద్యార్థులకు అందిస్తున్నామని వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలియజేశారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.



# ముస్లిం మైనారిటీల ఖబరస్థాన్‌కు 2ఎకరాల కేటాయింపుపట్ల మంత్రి రజనీకి ఘనసత్కారం

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** పట్టణంలోని ముస్లిం మైనారిటిల ఖబరస్థాన్ కొరకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తన స్వంత నిధులు కోటిరూపాయిలతో రెండెకరాలు పొలం కొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఇవ్వటం జరిగింది. దీనిని పురస్కరించుకొని ముస్లిం మైనారిటిలు గురువారంరాత్రి మంత్రి విడదల రజినీని ముస్లిం మైనారిటి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిలకలూరిపేట మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ముస్లిం మైనారిటిల తరుపున మంత్రి విడదల రజినీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటి నాయకులు బషీర్ మేస్త్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడుపఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ రాష్ట్ర డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, ముస్లిం మైనారిటి నాయకులు పాల్గొని మంత్రి విడదల రజినిని ఘనంగా సత్కరించి, తమకు స్థలం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.



మంత్రి విడదల రజనీని సత్కరిస్తున్న ముస్లిం మైనారిటి నాయకులు బషీర్ మేస్త్రి

# పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రూ.45లక్షల చెక్కులు పంపిణీ

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:**

శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం, నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో కొవ్వూరు బాలకృష్ణయ్య స్మారక విద్యానిధి ద్వారా చదువులో ప్రతిభ చూపుతున్న పేద ఆర్యవైశ్య విద్యార్దులకు 45 లక్షల రూపాయిల ఉపకార వేతనాలను రాష్ట్ర డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఎన్విరాన్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బా చంద్రశేఖర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాశీ అన్నపూర్ణ సత్రం కో ఆర్డినేటర్ పొట్టి శ్రీరాములు, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యానిధి చెక్కులు విద్యార్థులకు అందచేస్తున్న మంత్రి విడదల రజని, డిప్యూటి స్పీకర్ కె వీరభద్రస్వామి

# జగన్ సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి : మంత్రి రజనీ

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికితిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ది చేకూరిందని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమపథకాల అందిన లబ్దిని తెలియచేసే బుక్‌లెట్స్‌ను అందచేశారు. రానున్న కాలంలో జగనన్నకు అండగా నిలవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



10వ వార్డులో 'గడప గడపకు' కార్యక్రమంలో వృద్ధునికి బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# అయ్యప్ప ఆలయంలో మంత్రి రజనీ పూజలు

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓగేరు వాగు సమీపంలో ఉన్న శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఛైర్మన్ వెల్లంపల్లి రవిశంకర్‌దంపతులు మంత్రి విడదల రజినికి కమిటి సభ్యులతో కలసి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పడిపూజ మహోత్సవంలో మంత్రి విడదలరజిని పాల్గొన్నారు.



# 'గడప గడపకు మన ప్రభుత్వం' 100 రోజుల సంబరం

**చిలకలూరిపేట, నవంబర్18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారంతో 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కట్‌చేశారు. తొలుత డాక్టర్‌వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాలవిశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



గడప గడప 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న మంత్రి విడదల రజిని

# అయ్యప్ప ఆలయంలో శ్రీ లక్ష్మీగణపతి హోమం

**చిలకలూరిపేటటౌన్, నవంబర్18, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓగేరు వాగు సమీపంలో ఉన్న హరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ లక్ష్మీగణపతిహోమం నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షుడు వెల్లంపలి రవిశంకర్ దంపతులతో పాటు పట్టణానికి చెందిన పలువురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



పడిపూజ మహోత్సవ్ కార్యక్రమాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట అయ్యప్పస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు తుర్లపాటి హరికృష్ణ శర్మ, స్థానిక దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు ఉదయకిరణ్ శాస్త్రి, ఆలయ కమిటి సభ్యులు టి చంద్రశేఖర్‌రావు, టి చలపతిరావు, కెవి సాంబశివరావు, అరవపల్లి చినస్వామిలు, దివ్వెల వెంకట సుబ్రహ్మణ్యం, గోలి వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వరరావు, నాగభైరు జగన్‌మోహన్‌రావు, గురుస్వాములు కాటాబత్తుని వెంకట మంగారావు, చుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

**నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నకరికల్లు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రంగాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిరప పంటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు, కాశిపాడు, బలుసుపాడు, కంభంపాడు గ్రామాలలోని మిరప తోటలను మండల ఉద్యానశాఖ అధికారి యు.శ్రీనిత్య శుక్రవారం పరిశీలించారు. మిరప పంట పూతలో తామర పురుగును నివారించడం కోసం పైరు పై వేప కషాయాన్ని లేదా వేప నూనెను పిచికారీ చేసుకోవాలని సూచించారు.



రక్షక పంటలను బులుగు రంగు జిగురు అట్టలను వాడాలని రైతులకు చెప్పారు. అలాగే తామరపురుగు ఉధృతి తగ్గించుకోవడం కోసం బవేరియా బాసియాన వర్టిసిలియం వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు కె.సుచరిత, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయిప్రసన్నకుమార్, పుట్ట చిన్నబాబు, తాళ్ళూరి రాహుల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదికి శంకుస్థాపన

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మనబడి నాడు - నేడు ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా జలాలపురం గ్రామం నందు ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదికి గ్రామ సర్పంచ్ సుజాత పరిపూర్ణరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదనపు గది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లం జోసఫ్‌రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రుద్రపోగు నరసయ్య, పంచాయితీ సెక్రటరీ షేక్.రెహమాన్, విఆర్ఓ పాటిబండ్ల బాలస్వామి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జె.గోపీకృష్ణ, సిఆర్‌పి వి.శివ, గ్రామ పెద్దలు ఎం.శివారెడ్డి, ముసలయ్య, పి.వీరబాబు, ఆర్.మైకేల్, థామస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా టీంకు ఎంపికైన మునుగోడు హైస్కూల్ విద్యార్థులు

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** నియోజకవర్గ స్థాయిలో పెదకూరపాడులో జరిగిన స్కూల్ ఫెడరేషన్ క్రీడలలో అమరావతి మండలం మునుగోడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచి సీనియర్ విభాగంలో వాలీబాల్లో 2 బాలురు, కబడ్డీలో 4, త్రోబాల్లో 2 బాలికలు, అండర్-14 విభాగంలో ఒక బాలుడు యోగాలో, ఇద్దరు మొత్తం 11 మంది పల్నాడు జిల్లా టీంకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు హెలెన్‌కుమారి, యోగా ఉపాధ్యాయుడు బాలచందర్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు జి.మానసరెడ్డి, ఎన్.నందిని, బి.సుమ, టి.రాణి, శిల్ప, ఎస్కె సొప్, సాధిక్, శివప్రసన్నకుమార్, జి.మానస, కె.స్వర్ణ స్వాతి, యం.వెంకట లక్ష్మారెడ్డిలను ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పిసి ఛైర్మన్ ఎస్.కె.ఎ.సలాలుద్దీన్, ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త :** 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అమరావతి గ్రంథాలయశాఖ నందు విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయబడుతుందని ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ వెంకాయమ్మ తెలిపారు.



# శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ శాఖా గ్రంథాలయంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాలను వినియోగించుకొని మేధస్సును పెంపొందించుకోవాలని గ్రంథాలయ సిబ్బంది రజని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

**రాజుపాలెం, నవంబర్ 18 ప్రభాతవార్త :** ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కొండమోడు ముచికుంద ఆశ్రమ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోట నెమలిపురి గ్రామానికి చెందిన గాదె నాగిరెడ్డి (55) శుక్రవారం పొలం పనులు ముగించుకొని ఇంటికి వెళ్ళే క్రమంలో నంది రాజుపాలెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ వ్యవసాయ కూలీలతో కొండమోడు నుండి పెద నెమలిపురి వెళ్తుండగా నాగిరెడ్డి బైక్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగిరెడ్డి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనపై రాజుపాలెం ఎస్.ఐ. మహమ్మద్ షఫీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దళిత యువతిపై లైంగికదాడి

## - ముద్దాయిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** గుంటూరు పట్టణంలోని విద్యానగర్‌లో ఎస్సీ యువతిపై లైంగిక దాడి చేసి కులం పేరుతో దూషించిన కోవెలమూడి సాంబయ్య చౌదరి, అతని భార్య కృష్ణచైతన్య కుమార్తె తనుజలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల జాన్‌బాబు మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత యువతి బంధువులకు ప్రాణ రక్షణ పోలీస్‌శాఖ కల్పించాలని బాధిత యువతి తల్లి తండ్రి లేని అనాధ అని, జీవన వృత్తి కోసం ఉద్యోగం, పునరావాసం కోసం పక్కా ఇల్లు ఐదు ఎకరాల సాగు భూమి ప్రభుత్వం అందించాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ బెనిఫిట్స్ కూడా బాధిత యువతకు తొందరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఏరియా వైద్యశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

## - రామకృష్ణ సేవలను ప్రశంసించిన కలెక్టర్ శివశంకర్

**సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సహకారంతో అభివృద్ధి పనులు, స్థానిక వనరులను వినియోగించుకొని వైద్యశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ కలెక్టర్ శివశంకర్‌కు వివరించారు. క్లస్టర్ హాస్పటల్ సెంటర్ స్థాయి నుంచి ఏరియా వైద్యశాలగా మార్పు జరిగినా ఆ స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం, వసతుల, వనరుల కల్పన జరగలేదని వివరించారు. నేత్ర సంబంధిత ఆపరేషన్ థియేటర్ల సిద్ధంగా ఉందని, అయితే అవసరమైన పరికరాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేసి వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం ఒదించారు. వైద్యశాలలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న కలెక్టర్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణను ప్రశంసించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఏరియా వైద్యశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు.

# పీడిఎస్ బియ్యం పక్కదారి

## - చోద్యం చూస్తున్న విజిలెన్స్, సివిల్ సప్లయ్ అధికారులు

**పెదకూరపాడు, నవంబర్ 18 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలంలో పిడిఎఫ్ బియ్యం ఎండిఎం వాహనాల్లోనే కొనుగోలు చేసి రేషన్ డీలర్ల వద్దే స్టాక్ ఉంచుకున్న వైనం మండలంలోని కంభంపాడు, బలుసుపాడు, పరస, పెదకూరపాడు గ్రామాల్లో నెలకొంది. కిలో బియ్యం లబ్దిదారుల వద్ద నుంచి రూ.10లకు కొనుగోలు చేసి నల్ల బజార్లకు దళారుల ద్వారా రూ.13లకు అమ్ముకుంటున్న వైనం నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతుంది. మరికొందరు కోళ్ళ ఫారాలకు మేతగా పేదల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. లింగంగుంట్ల, ముసాపురం, పాటిబండ్ల, పొడపాడు గ్రామాలు కోళ్ళఫారాలకి ఎగుమతి అవుతున్నాయి. హుస్సేన్‌నగరం, బుచ్చయ్యపాలెం, లగడపాడు, గారపాడు గ్రామాల్లోని రేషన్ బియ్యం కట్టమూరు కోళ్ళ ఫారాలకు ఎగుమతి అవుతున్నాయి. ఒక్క పెదకూరపాడులోనే నెలకు 49 టన్నుల బియ్యం ఐదు రేషన్ షాపులకు సప్లయ్ ఇస్తున్నారు. 22 నెంబర్ రేషన్ షాపుకు సుమారు 53 క్వింటాలు, 23 నెంబర్ రేషన్ షాపుకు 187 క్వింటాలు, 24 నెంబర్ షాపుకు సుమారు 80 క్వింటాలు, 25వ నెంబర్ షాపుకు 86 క్వింటాలు, 26 నెంబర్ రేషన్ షాపుకు సుమారు 91 క్వింటాలు బియ్యం సరఫరా అవుతున్నాయి. మొత్తంగా పెదకూరపాడుకే 49 టన్నుల బియ్యం వస్తోంటే 30 టన్నులు నెల నెలా నల్ల బజార్లకు వెళుతుందనేది నిపుణుల అంచనా. మిగిలిన 19 టన్నులు మాత్రమే పేద, బడుగు, బలహీన వర్గాల్లో నిరుపేదలు రేషన్ బియ్యం తింటున్నారు. ఇలా మండలంలో ఎన్ని టన్నులు, నియోజకవర్గంలో ఎన్ని టన్నులు పక్కదారికి పోతున్నాయో అధికారులే చెప్పాలి. అధికంగా బియ్యం కొనుగోళ్ళు ఎండిఎం వాహనాల్లోనే కొనుగోలు చేసి రేషన్ డీలర్లతో కుమ్మక్కై వారి వద్దే స్టాక్ నిల్వ ఉంచి రాత్రి వేళల్లో బొలెరో వాహనాల ద్వారా పిడుగురాళ్ళ సమీప మిల్లులోకి తరలిస్తున్నారనేది అందరికీ తెలిసిన సత్యం. సివిల్ సప్లయ్ అధికారులు నెలవారి మామూళ్ళకు అలవాటుపడి ఎలాంటి తనిఖీలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు అక్కడక్కడ తనిఖీలు చేసి, కొన్ని సీజ్ చేసి పెద్ద మొత్తంలో మాముళ్ళు వసూలు చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు రేషన్ మాఫియాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకసారి రైడ్ చేసిన మిల్లు యజమానులతో బేరం కుదుర్చుకొని వారి వ్యాపారాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అరికట్టవలసిన అధికారులే అవినీతికి పాల్పడుతుంటే దళారులు దండా దర్జాగా సాగుతోంది. ఇప్పటికైనా ముందు సివిల్ సప్లయ్ అధికారులు రేషన్ డీలర్ల వద్ద ఉన్న స్టాక్‌ను పరిశీలించి అదనంగా ఉన్న బియ్యాన్ని సీజ్ చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.



బొలెరో వాహనంలో రేషన్ బియ్యం (ఫైల్ ఫోటో)

# ముసళ్ళ సంచారం ...భయాందోళనలో రైతులు

**బెల్లంకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త :** పంట పొలాల్లో ముసళ్ళ సంచారం చేయడం వల్ల నందిరాజుపాలెం గ్రామ రైతులు పొలాలకు వెళ్ళాలంటేనే భయపడిపోతున్నారు. అనుపాలెం నుంచి బెల్లంకొండకు వచ్చే పంట కాలువలో రెండు ముసలి సమాచారం చేస్తూ రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. శుక్రవారం ఉదయం రైతు పొలం గట్లపై వెళ్తున్న సమయంలో పంట కాలువలోకి ముసలి వెళ్ళడంతో రైతులు ఉలికి పడ్డారు. అధికారులు స్పందించి సమ్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# బ్రహ్మారెడ్డి రాకతో పల్నాడులో అరాచకం

## : వైకాపా నేతల విమర్శ

**రెంటచింతల, నవంబరు 18, ప్రభాతవార్త:**

టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జూలకంటి బ్రహ్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మాచర్ల నియోజకవర్గంలో అరాచకాలు మొదలయ్యాయని వైసీపీ మండల నేతలు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఇటువంటి వ్యక్తి ఎన్నికల్లో పోటీచేస్తే అరాచకం ఇంకా ఎంత స్థాయిలో ఉంటుందో ఊహించుకోవాలన్నారు. పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో నామినేషన్ వేయలేని వాళ్లు కూడా ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్‌లపై అవాకులు చెవాకులు పేలుతున్నారనా న్నరు. కష్టాల్లో ఉన్నాం సాయం చేయండి అని ఎమ్మెల్యే పీఆర్కేను బతిమాలుకున్న వాళ్లు కూడా విమరి ్శంచే స్థాయి ఎదిగారా అని విమర్శించారు. చుట్టపు చూపుగా వచ్చే నేతలను నమ్మి సంసారాలను పాడుచేసుకోవద్దని హితవు చెప్పారు. జూదం, గంజాయి, దొంగ బియ్యం వ్యాపారాలు మావి కావన్నారు. తాడో పేడో తేలు ్చకుందామని సవాల్ విసిరారు. మా నేతలను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. మా ద్వారా లబ్ధిపొందిన వాళ్లు ఎవరి మెప్పు కోసం ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. రాజకీయ క్షేత్రంలో తేల్చుకుందాం.. తొందరపడకండి అంటూ తీవ్ర స ్వరంతో హెచ్చరించారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోర్తాల ఉమ, ఎంపీటీసీ సంపూర్ణ, ఉప సర ్పంచ్ ఏరువ ప్రమీల భాస్కరరెడ్డి, బంకూరి తిరుపతిరావు, వలి, మండల కన్వీనర్ పూజల రామయ్య, మద్దిరాల కృష్ణారెడ్డి, శౌర్రెడ్డి, గాలి ప్రతాపరెడ్డి, ముక్కంటేశ్వరరెడ్డి, డానియేలు, గొట్టం ప్రమీల గురవారెడ్డి, చంద్రం నాయుడు, పశర్లపాడు బ్రహ్మారెడ్డి, ఓబులరెడ్డి, నాగేశ్వరరావు, సత్యం, కిషోర్, పిలోమిన్‌రాజు, ఇన్నయ ్య, దేవ, సుందరరావు, లూర్ధురాజు, సుబ్బారావు, సీతయ్య, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మర్రెడ్డి, కృష్ణ, కాయితి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు డ్రాయింగ్, ఆటల పోటీలు

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఆటలు, డ్రాయింగ్ పోటీలను గ్రంథాలయ అధికారి పి వేణుగోపి నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారోత్సవాలు ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందిస్తామని వేణుగోపి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ప్రకాష్‌బాబు, మాన్‌సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సంపద సృష్టి కేంద్రాల విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించం

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** తడి, పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు ఎరువులుగా రైతులకు అందించేందుకే సంపద సృష్టి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీటిలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని డీఎల్‌పీవో సీహెచ్ జయకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. కారంపూడి, ఒప్పిచర్ల గ్రామాల్లో ఉన్న సంపద సృష్టి కేంద్రాలను ఆయన తనిఖీ చేసి సంతృప్తి పొందారు. తడి, పొడి చెత్తను తయారు చేసి రైతులకు అందించేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత పంచాయతీ సిబ్బందిపై ఉన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పల్నాడు డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో పర్యటించి సంపద సృష్టి కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పన్నులను నూరుశాతం వసూలు చేసే సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. నూరుశాతం వసూలు చేయని సిబ్బంది చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, ప్రతి వారంలో ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలు చేపట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌పీవో జయకృష్ణ

# భవితా ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ జన్మదిన వేడుకలు

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ జన్మదిన వేడుకలు కారంపూడిలోని భవితా ప్రభుత్వ పాఠశాలలో డీఎల్‌పీవో జయకృష్ణ ఆధ్వర్యాన శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మంచి ఆశయాలతో ముందుకు నడిపిస్తున్న శివశంకర్‌కు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కాశీవిశ్వనాథం, కార్యదర్శి కసిన్యానాయక్, హెచ్‌ఎం యాకసిరి వెంకటేశ్వర్లు, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఇన్‌చార్జి ఈవోపీఆర్డీగా కాశీ విశ్వనాథం

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** సుధీర ్ఘకాలంగా కారంపూడి పంచాయతీ ఈవోగా పనిచేసి ఇటీవల కాలంలో బదిలీపై పిడుగురాళ్ల మండలం జానపాడు వెళ్లి, తరువాత మండలంలోని గాదెవారిపల్లె కార్యదర్శిగా పనిచేసిన బొగ్గవరపు కాశీ విశ్వనాథం ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. తనకు ఉద్యోగోన్నతికి కారణమైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈవోపీఆర్డీగా మండలంలోని పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈవోపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించిన కాశీవిశ్వనాథంను వైసీపీ నేతలు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య తదితరులు అభినందించారు.



# 'ఎన్నికల నియమావళి వివరాలను తెలపాలి'

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** ప్రభుత్వాధికారులు ఎప్పటికప్పుడు ఎన్నికల నియమావళి వివరాలను టీడీపీ నాయకులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ నేతలు శుక్రవారం కోరారు. ఆర్ఐ కీర్తి సుధాస్రవంతికి వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీలకు అతీతంగా పనిచేయాల్సిన అధికారులు ఎన్నికల నియమావళి ఇవ్వడంలో జాప్యం చేయకూడదని, ఎప్పటికప్పుడు టీడీపీ కార్యకర్తలకు వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, షేక్ నన్నేసా, కటికల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఇంటి పన్నుల విషయంలో అవినీతి?

**కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త:** కారంపూడి మేజర్ పంచాయతీకి ఓ విశిష్టత ఉంది. అలాంటి చరిత్ర కలిగిన గ్రామ పంచాయతీకి ఓ అధికారి వచ్చి అవినీతికి పాల్పడుతున్న విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న పాత్రికేయులు కార్యాలయానికి వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. వివరాలను తెలిపిన పంచాయతీ గుమ్మస్తా వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చానని, ఇంటి నిర్మాణం కొరకు 11 చేశామని, ఇంటి పన్నుల కోసం 56 వరకు చేసినట్లు అధికారికంగా తెలిపారు. ఒకొ ్కక్కరి వద్ద వేల రూపాయలు దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. భారీ స్థాయిలో గుమ్మస్తా వెంకటేశ్వర్లు నగదు దోచుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలు, ప్రజాప్రతినిధుల ఆశీస్సులతో కారంపూడి పంచాయతీని అవినీతిమయంగా చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి కసిన్యానాయక్‌ను వివరాలు తెలపాలని కోరగా,తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించానని, కొన్ని రోజుల్లో తెలియజేస్తామని తెలిపారు.



**గుమస్తాపై పూర్తి విచారణ చేస్తాం: డీఎల్‌పీవో జయకృష్ణ**

కారంపూడి పంచాయతీ గుమ్మస్తా వెంకటేశ్వర్లుపై పూర్తిస్థాయిలో విచారిస్తామని, రికార్డులను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయతీలో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదని డీఎల్‌పీవో జయకృష్ణ తెలిపారు.

# బారికేడ్ల ఏర్పాటుతో వ్యాపారాలకు నష్టం

## : రామాటాకీస్ లైన్ వ్యాపారుల ఆందళన

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** రామాటాకీస్ లైన్.. పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో మొదటి స్థానంలో నిలుస్తోంది.. పండుగ, శని, సోమవారాల్లో ఇసుకేస్తే కిందకు రాలనంత జనం కనిపిస్తారు.. మిగతా సమయాల్లోనే ఇంచుమించు అదే పరిస్థితి.. అయితే ద్విచక్ర వాహనదారుల సైతం ఈ లైన్‌లోకి తమ వాహనాలను తీసుకొస్తున్నారు.. అంతటితో ఆగక షాపుల ముందే నిలుపుతున్నారు.. దీంతో ఆ మార్గాన ప్రజలు నడిచేందుకు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..



**బారికేడ్లు ఏర్పాటు.. ఆందోళనతో తొలగింపు**

ఈ ఇబ్బందులను గమనించిన పట్టణ పోలీసులు శుక్రవారం రామాటాకీస్ లైన్‌లోకి ద్విచక్ర వాహనాలు వెళ్లకుండా భారీకేడ్లు ఏర్పాటు చేశారు. సిబ్బందిని కూడా ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెట్టారు. దీంతో ఆ లైన్‌లోని వ్యాపారులు అంతా ఒక్కటయ్యారు. భారీకేడ్లు వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. భారీ కేడ్ల ఏర్పాటుతో తమ వ్యాపారులకు నష్టం వాటిల్లుతోందన్నారు. ఇదే కొనసాగితే తమ వ్యాపారాలు దెబ్బతిని రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందారు. వెంటనే భారీ కేడ్లు తొలగించాలని కోరుతూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని వ్యాపారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం భారీకేడ్లను తొలగించారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఇబ్బంది

## : డాక్టర్ రామచంద్రారెడ్డి

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఇబ్బంది కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుకవ్రారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బస్, కరెంట్, ఇంటిపన్ను, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, కూరగాయలు, పప్పు, వంటనూనె ధరలు విపరీతంగా పెంచి సామాన్యులు బతకలేని పరిస్థితులకు ఈ ప్రభుత్వాలు తీసుకొచ్చాయని మండిపడ్డారు. ఇసుక, మద్యం మాఫియాలు పెరిగిపోయాయన్నారు. ప్రతిపక్షాలు కనీసంగా నిరసన తెలిపేందుకు కూడా వీలు లేకుండా చేసు ్తన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం, బెదిరించడం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైతే ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ బాబు, డీసీసీ కార్యదర్శి సత్యనారాయణ, తూము శ్రీనివాసరావు, చిమటా వెంకటేశ్వర్లు, శివఅరు ్జన్‌రెడ్డి పాల్గొన్నారు.



# 'గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపొందుతుంది'

## -గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పుల్లారావు

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** గ్రంథాలాయలతో విజ్ఞానం పెంపొందితుందని గ్రంథాలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ పోలిశెట్టి పుల్లారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యార్థుల నుంచి ప్రతి ఒక్కరికీ అవసరమేనన్నారు. వీటి అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో విద్యార్థులు ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటిరెడ్డి, జేవీకేఎస్ ప్రసాద్, ఆయేషా సుల్తానా, శ్రీచైతన్య, గ్రంథాలయాధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# 'చెకుముకి' ప్రతిభాపరీక్షలో విజేతలకు బహుమతులు

**మాచర్ల, నవంబరు 18 ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ఇటీవల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం పోటీలను అందజేశారు. పదో తరగతిలో ఫణిదర్, తొమ్మిదో తరగతిలో పవన్, ఎనిమిదో తరగతిలో రేణుశ్రీలు ప్రధమస్థానంలో నిలిచారు. వీరికి పట్టణంలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, డైరెక్టర్ లింగా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే ఆరోగ్య విభాగంలో భారీగా పదోన్నతులు, బదలీలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 18 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న దక్షిణ మధ్య రైల్వే ఆరోగ్య శాఖకు చెందిన వైద్యులకు పదోన్నతులు కల్పించడంతోపాటు పలువురికి స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం విజయవాడలో అదనపు సీయంఎస్‌గా పనిచేస్తున్న వేణుగోపాల్‌రెడ్డిని అదే హోదాపై నాందేడ్ డివిజన్‌కు బదిలీ చేశారు. గుంటూరులో డీయంఓగా పనిచేస్తున్న డాక్టర్ దామోదరాచారిను అదే హోదాపై విజయవాడ రైల్వే ఆసుపత్రికి లాలాగుడ సెంట్రల్ ఆసుపత్రిలో డీయంఓగా పనిచేస్తున్న కె.ఈశ్వర్‌రెడ్డిని ఆదే హోదాపై గుంతకల్లు రైల్వే ఆసుపత్రికి బదిలీ చేశారు. అలాగే నాందేడ్ డివిజన్లలో ఏడీయంఓగా పనిచేస్తున్న డాక్టర్ వంశీ క్రిష్ణను ఆదే హోదాపై లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి బదిలీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో ఏడీయంఓలుగా పనిచేస్తున్న వైద్యులు డాక్టర్లు కె.శశికాంత్‌రెడ్డిపాటు శంకర్, ఎస్.నీలిమ, బి.పద్మలకు సైతం డివిజన్ మెడికల్ ఆఫీసర్లు (డీయంఓ)లుగా పదోన్నతలు లభించాయి.

వీరందరికీ గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలోనే పోస్టింగులు కల్పించారు. అదేవిధంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూరు ఆరోగ్య కేంద్రంలో ఏడీయంఓగా పనిచేస్తున్న డాక్టర్ అనీల్‌కుమార్‌ను అక్కడే డీయంఓగా, నాందేడ్‌లో ఏడీయంఓగా పనిచేస్తున్న డాక్టర్ వెంకటేష్‌ను గుత్తి డీయంఓగా పదోన్నతులు కల్పించి జోన్ పరిధిలో ఖాళీల ప్రాతిపదికన పోస్టింగులు కల్పించారు.



## నేపాల్‌లో ఈతల పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన యలదండి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** వార్త దిన పత్రిక జగ్గయ్యపేట సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ యలదండి శ్రీనివాసరావు శుక్రవారం నేపాల్‌లో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ స్థాయి ఈత పోటీలో ్ల ఒక ఈవెంట్‌లో బంగారు పతకాన్ని,మరో ఈవెంట్‌లో కాంశ్య పతకాన్ని సాధించారు.సుదీర్ఘకాలం నుంచి వార్త జర్నలిస్టుగా ఉన్న శ్రీనివాస్ సమాంతరంగా ఈతగానిగా మంచి గుర్తింపు పొందారు.రాష్ట్ర,.జాతీయ స్థాయిలో పలు పతకాలు పొందారు.ఆయన విజయవాడ, ముక్త్యాలల వద్ద కృష్ణా నదిలో ఆ తీరం నుంచి ఈ తీరం వరకు ఈది రికార్డు సాధించారు.



## కార్తీకమహాదీపోత్సవంతో దేదీప్యమానంగా ఆధ్యాత్మికనగరం

**తిరుమలతిరుపతి,నవంబర్18ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం శుక్రవారం దశమి ఘడియల్లో సాయంత్రం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో చేపట్టిన కార్తీక మహాదీపోత్సవం ఆద్యంతం భక్తిభావాన్ని చాటిచెప్పింది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో మహాదీపోత్సవంలో 1800మంది మహిళ భక్తులు, టిటిడి అధికారులు, ఉద్యోగులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపారాధన చేశారు. పండితులు డాక్టర్ మారుతిసందర్భ పరిచయం చేయగా, వేదస్వస్తి అనంతరం దీప ప్రాశస్త్యం తెలిపారు. ఇటీవలే టిటిడి కార్తీకమాసంలో రెండు దఫాలుగా పుణ్యక్షేత్రాలు యాగంటి, విశాఖలో మహాదీపోత్సవం నిర్వహించింది. విజయవంతంగా చేపట్టడంతో శుక్ర వారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఈ వేడుకను నిర్వహించింది. గోవింద నామస్మరణలతో దీపాలు వెలిగించి లోకక్షేమం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓ సదాభార్గవి, ఎస్వీబిసి చైర్మన్ కృష్ణయాచేంద్ర, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, ముత్తంశెట్టి రాములు, మారుతీప్రసాద్, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులలో పారదర్శకత పెంచడం కొరకే సామాజిక తనిఖీలు

### పంచాయితీరాజ్ ఎఇ పనితీరు పై ఆగ్రహం

### - 3,26,552 రూపాయల రికవరీ - అడిషనల్ ప్రాజెక్టు ఆఫీసర్ ఉమావాణి

**వెదురుకుప్పం, నవంబర్ 18 ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామి పనులలో పారదర్శకత పెంచడం కొరకు సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్వామా అడిషనల్ ప్రాజెక్టు ఆఫీసర్,ప్రిసెండింగ్ అధికారి ఉమావాణి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పది రోజుల పాటు నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలను మండల స్థాయిలో శుక్రవారం ఉదయం బహిరంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులలో నిర్లక్ష్యం భావం వదలి పారదర్శకంగా పనిచేసే విధంగా సిద్ధం చేయడం కొరకు సామాజిక తనిఖీలు తోడ్పడుతాయన్నారు. మండలంలో 2020- 21, 2021-22 రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఉపాధి, పంచాతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, అడవులు, సెర్ఫ్ పనులకు 23,21,93,960 రూపాయాలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వాటి సంబంధించి క్షేత్రస్థాయిలో పదఇ రోజుల పాటు తనిఖీలు నిర్వహించి సామాజి బృందాలు వివరాలు తీసుకురావడం జరిగిందన్నారు. పిఆర్ ఏఇ మురళి పనుల రికార్డులు సక్రమంగా నిర్వహించ లేదని తనిఖీ బృందాలు బహిరంగ సమావేశం దృష్టికి తీసుకురావడంతో ఆయన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మాజిక తనిఖీ బృందాలు తీసుకువచ్చిన రికార్డులు మేరకు పంచాయితీ వారిగా సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామి పనుల్లో 18,07,50,561 గాను 2,69,441 రూపాయాలు రికవరీ, పిఆర్ పనులు 4,59,56,906 గాను 57,111 రికవరీ, ఆర్‌డబ్ల్యుఎస్ పనులు 52,84,269గాను రికవరీ నిల్,ఫారెస్టు 1,41,581గాను రికవరీ నిల్, సెర్ఫ్ 60,643గాను రికవరీ నిల్ అని చెప్పారు. కాగా దిగువపల్లాలు క్షేత్ర సహాయకురాలు దేవేంద్ర, మారేపల్లె క్షేత్ర సహాయకురాలు పొన్నెమ్మను విధుల నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, ఎంపిడివో సుధాకర్‌రావు, క్లస్టర్ ఎపిడి శోభన్ బాబు, ఎస్ఆర్‌పి రామారావు, ఎపివో ఇందు, ఎపియం కవిత, సాంకేతిక సహాయకులు, పంచాయితీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చర్చిల అభివృద్ధికి అన్ని భారీ నిధులా ? సోము వీర్రాజు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో చర్చిల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడంపై భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు తీవ్రంగా స్పందించారు.విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.175 కోట్ల నిధులను చర్చిల నిర్మాణాలకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ



ధనాన్ని చర్చిల కోసం ఇవ్వడ వేంవింటని నిలదీసారు. చర్చిల నిర్మాణానికి నిధుల కేటాయింపుపై కోర్టు వెళ్తామని స్పష్టం చేసారు. రాజధాని నిర్మాణం విషయంలో తెలుగుదేశం- వైకాంగ్రెస్ పార్టీ మిలాఖత్ అయ్యాయన్నారు. రాజధాని నిర్మాణ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టిస్తే, దాన్ని ఈ ప్రభుత్వం ప్రశ్నించడం లేదన్నారు.పొదుపు సంఘాలను స్థాపించింది చంద్రబాబు కాదన్నారు.దివంగత ప్రధాని పీవీ నరసింహారావు అని గుర్తు చేసారు. పొదుపు సంఘాలకు రూ.20వేల కోట్లు ఇవ్వాలని భారత ప్రధాని తీర్మానం చేసారన్నారు.ఏపీకి కేంద్రం ఇచ్చిన నిధుల గురించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నోరు మెదపడం లేదన్నారు.ఏపీలో ఇళ్ళ నిర్మాణం విషయంలో చాలా జాప్యం జరుగుతుందన్నారు.ఇళ్ళ నిర్మాణాల కోసం చేపట్టిన భూకొనుగోళ్ళలో అ క్రమాలు జరిగాయన్నారు. ఏపీలో ఇళ్ళ నిర్మాణం కోసం కేంద్రం రూ.35వేల కోట్లు ఇచ్చిందన్నారు. రూ.35వేల కోట్లు కేంద్రం ఇస్తే, ఏపీ ప్రభుత్వం రూ.11వేల కోట్లే స్వయంగా వెల్లడించారన్నారు. ఇళ్ళ నిరా ్మణానికి రూ.11 వేల కోట్లే ఖరు ్చ పెట్టామని మంత్రి బొత్స స్వయంగా చెప్పారన్నారు.ఇళ్ళ నిర్మాణాలకు నిధులు ఇవ్వకుండా అక్రమాలు చేస్తూ పవన్ కల్యాణ్‌ను విమర్శించడమేమిటని ప్రశ్నించారు.

## జాకీ కంపెనీ మాటున రూ.140 కోట్ల చీకటి ఒప్పందం

### అవినీతికి పాల్పడి మాపై ప్రచారమా - పరిటాల సునీతపై ఎమ్మెల్యే తోపుదుర్తి విమర్శలు

**అనంతపురం సిటీ, నవంబర్ 18 ప్రభాతవార్త:** టిడిపి హయాంలో జాకీ కంపెనీ మాటున వాటి అనుబంధ కంపెనీతో 140 కోట్ల రూపాయల అవినీతి చీకటి ఒప్పందాలను నాటి మంత్రులు పరిటాల సునీత, లోకేష్‌లు చేసుకున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమరి ్శంచారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో అనంతపురం సరిహద్దులో రాప్తాడు వద్ద వాల్మీకులకు చెందిన 28 ఎకరాల భూమిని పరిశ్రమల పేరిట రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా స్వాధీనం చేసుకున్నారన్నారు. వందల కోట్ల విలువైన భూమిని జాకీ అనుబంధ సంస్థ ఫేజ్ ఇండస్ట్రీస్‌కు 2.80 కోట్లకు కట్టబెట్టారన్నారు. వాస్తవానికి ఆ భూమి ధర 140 కోట్ల రూపాయలు చేస్తుందని తక్కువ ధరకే ఫేజ్ కంపెనీకి కట్టబెట్టి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. సదరు సంస్థ ఎన్నికల సమయం కావడంతో ధైర్యంగా పనులు ప్రారంభించేందుకు ముందుకు రాలేదని కనీసం ప్రహరీగోడ నిర్మించలేదన్నారు. ఎన్నికల తరువాత అధికారం మారడంతో తమ అవినీతి బయటపడుతుందన్న ఉద్దేశ్యంతో సదరు సంస్థ పనులు చేపట్టకుండా వెళ్లిపోయిందన్నారు. అయితే తాము డబ్బులు డిమాండ్ చేయడం వల్లే సదరు సంస్థ వెళ్లిపోయిందని పదేపదే పరిటాల సునీత గ్లోబల్ ప్రచారానికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. వారి ప్రచారాలు వారి అనుకూలురు నమ్ముతారేమోతపా ్ప సామాన్యులు ఎవరూ నమే ్మ పరిస్థితి లేదన్నారు. 140 కోట్ల రూపాయల విలువ చేసే భూములకు 15 కోట్లు లంచం అడిగితే ఎవరైనా ఇవ్వకుండా వదులుకుంటారా అని కనీసం బుద్ధుండి మాట్లాడుతున్నావా సునీతమ్మ అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. ఐదేళ్ల టిడిపి పాలనలో అవినీతి తప్పా ప్రజాసంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. పరిశ్రమలు వస్తున్నాయని వాటికి రోడ్డు సౌకర్యం కావాలని పేదల ఇళ్లను కూల్చిన చరిత్ర పరిటాల కుటుంబానిదేనని ఆయన విమర్శించారు. మీరు కూల్చిన ఇళ్ల బాధితులకు జగనన్న ఇళ్ల కాలనీల్లో స్థలాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మహానటి నాటకాలు పరిటాల సునీత మానుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపినేతలు లింగల రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి పరిరక్షణ సమితిపై రాయవరంలో నమోదైన కేసుపై హైకోర్టు స్టే

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాయవరం పోలీసు స్టేషన్‌లో అమరావతి పరిరక్షణ సమితి నేతలపై నమోదైన కేసుపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చిది.అమరావతి పరిరక్షణ సమితి నేత శివారెడ్డి,గద్దె తిరుపతిరావు, పువ్వాడ సుధాకర్‌పై రాయవరం ఎస్ఐ పెట్టిన కేసులో స్టే ఇచ్చింది.ఇదే కేసులో ఉన్న అన్నపూర్ణమ్మకు 41ఏ నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసును కొట్టివేయాలని న్యాయవాది వివి లక్ష్మీనారాయణ హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ వేసారు. పాదయాత్రపై ఆంక్షల పేరుతో పరిరక్షణ సమితి నేతలను వేధించేందుకే కేసు పెట్టారని లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు.వాదనలు విన్న అనంతరం ఏపీ హైకోర్టు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.పరిరక్షణ సమితి నేతలు శివారెడ్డి, గద్దె తిరుపతిరావు, పువ్వాడ సుధాకర్‌లు కోర్టు ఆదేశాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని,సున్నిత పరిస్థితులను రెచ్చగొడుతున్నారని పోలీసుల అభియోగం.ఆ మేరకు రాయవరం పోలీసులు నమోదు చేసారు.దీనిపై కేసులో నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. పాదయాత్రపై ఆంక్షల పేరుతో పరిరక్షణ సమితి నేతలను వేధించేందుకే కేసు పెట్టారని లక్ష్మీనారాయణ వాదనలు ఉన్నాయి.

## ఘనంగా వేణుగోపాల స్వామి రథోత్సవం ప్రారంభమైన భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలు



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన పుట్టపర్తి సాయి నామస్మరణతో మారుమ్రోగింది. ప్రేమమూర్తి భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సంబరం అంబరాన్నంటింది. ఉదయమే సాయికుల్వంత్ సభా మందిరంలో అశేష భక్తజనం పాల్గొని ఈ వేడుకలను ప్రారంభించారు. శ్రీసత్యసాయి సత్యనారాయణ వ్రతాలు నిర్వహించి, సీతా రాముల కల్యాణం జరిపించారు. మందిరంలో ఉంచిన వేణు గోపాల స్వామి ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఈశాన్య గోపురం వద్ద వెలుపలకు తీసుకువచ్చారు. అక్క డ ప్రత్యేక రథంపై వేణు గోపాల స్వామిని, పల్లకిపై ఆంజనేయ స్వామి విగ్రహాలను ఉంచారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేణు గోపాల స్వామి రథోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే తండ్రి దుద్దుకుంట వెంకటరామిరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిదులు, వేలాది మంది ప్రజలు రథోత్సవంలో పాల్గొన్నారు. పచ్చటి తోరణాలు, పుష్పాలంకరణలు, రంగవళ్ళు లతో తీర్చి దిద్దిన పుట్టపర్తి పురవీధుల గుండా ఉత్సవం సాగింది. భక్తులు స్వామి వారికి కాయకర్పూరం, ఫలం, పుష్పం సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఓం శ్రీ సాయిరాం...ఓం శ్రీ సాయిరాం... అంటూ సత్యసాయి సేవ సభ్యులు రథాన్ని లాగుతూ భక్తకోటి బాబాను కీర్తిస్తూ... భక్తిగేయాలు ఆలపిస్తూ... సాయినామస్మరణతో పుట్టపర్తి పురవీధులు మారుమ్రోగాయి. సత్యసాయి విద్యార్థిగణం వేదపఠనం గావిస్తూ... డప్పులు, మేళతాళాలతో బ్యాండు వాయిద్యాలు, కోలాటలు, శ్రీకృష్ణగోపికల వేషధారణలు, విభిన్న సంస్కృతులు, పురాణ గాధల ప్రదర్శనల నడుమ వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రశాంతి నిలయం ఈశాన్యం గోపురం వద్ద నుండి హనుమాన్ సర్కిల్ వద్ద ఉన్న పెదవెంకటమ్మ రాజు కల్యాణ మండపం వరకు రథోత్సవం సాగింది. ఆర్.జె.రత్నాకర్ దంపతులు మహామంగళహారతి ఇచ్చి ఉత్సవాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ గంగాద్రి దంపతులు, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, మాజీ పుడా ఛైర్మన్ కోటా సత్యం,కౌన్సిలర్లు, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, డిఎస్‌పి యశ్వంత్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి స్థానికులు, విదేశీ భక్తులు పాల్గొన్నారు.

# భక్తితత్వంతో ప్రణమిల్లితే మోక్ష సాధన సులభం : ఆర్‌డిఓ రామారావు

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త:** భక్తితత్వంతో ప్రణమిల్లి అభ్యర్థించిన వారికి మోక్షం ఇచ్చే దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి అని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెఎస్.రామారావు అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక వేదికపై శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా' శ్రీకాళహస్తీశ్వర శతకార్చన' కార్యక్రమాలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు ఆర్‌డిఓ రామారావు ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ రామారావు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో పని చేసే అవకాశం రావటం తనపూర్వ జన్మ సుకృతమన్నారు.తాను శ్రీశైలం ఇఓగా పని చేసానని అయితే ఈ దివ్యక్షేత్రంలో భోళాశంకరుని సన్నిధిలో కాలుమోపితే ఎనలేని మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అతి ఈ దివ్యక్షేత్రం ప్రత్యేకత ఏమో? అని వర్ణించారు. అంతేకాక దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తిలో నెల నెలా ఒక కార్యక్రమాలతో పాటు నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుండటం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు. ఇక ఇక్కడి ఆలయాభివృద్ధి,మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చూపుతున్న శ్రద్ధాశక్తులు వారిలోని ధార్మికతకు అద్దం పడుతుందన్నారు. ఇక్కడ కార్తిక మాసంలో ప్రతి రోజూ ధార్మిక,సంప్రదాయ కార్యక్రమాలను రూపొందించి అమలు చేయటం అభినందనీయం అన్నారు.శ్రీకాళహస్తీశ్వరుడు భోళా శంకరుడు భక్తవ శంకరుడు పిలిచిన వారికి నేనున్నానని వరాలిచ్చే ఇలవేల్పు అన్నారు.భక్తితో ఇక్కడ మోకరిల్లి అభ్యర్థిస్తే లేదని ఒట్టి చేతులతో పంపే ప్రసక్తే లేదన్నారు. తాను శ్రీశైలంలో పని చేసినపుడు అక్కడి దివ్యక్షేత్రానికి సంబంధించి మహాత్మ్యానికి సంబంధించిన రచనలు జరిపించి విస్తృత ప్రచారం నిర్వహించామని అలాగే శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించిన రచనల పునరుద్ధరణకు సహాకరించాలని దేవస్థానంను కోరారు. కాగా భక్తి తత్వంతో ప్రణమిల్లితే చాలు మోక్ష ప్రాప్తిని అనుగ్రహించే భోళా శంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడని ఆయన సేవకుమించిన భాగ్యం మరేదీలేదని ప్రముఖ కవి రామమోహన్‌రావు అన్నారు.



:ధూర్జటిచే రచించిన శ్రీకాళహస్తీశ్వర శతకం స్వరార్చనలో పాల్గొన్న కవులు

**ధూర్జటి రచనలకు ప్రాధాన్యత:** శ్రీకాళహస్తికి చెందిన ధూర్జటి మహాకవి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్ట దిగ్గాజాల్లో ఒకరు అని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.ఆయన శ్రీకాళహస్తీశ్వరునిపై శతకాన్ని రచించి భావి తరాలకు అందించారని వివరించారు.ఈ రచనలు నేటి తరాలకు తెలియదని ఆ శతకంలోని 116 పద్యాలకు తగినంత ప్రచారం చేయటానికి నేటి తరాలకు అందించుటకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అందుకే సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేసిన వేదికకు ' ధూర్జటి కళాప్రాంగణ'మని నామకరణం చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఆ మహాకవి శతకాన్ని స్వరార్చన చేయటానికి తెలంగాణ జిల్లా మహబూబ్‌నగర్ చెందిన కవి రామమోహన్‌రావును ఆహ్వానించామన్నారు .ఆయన భోళాశంకరుని పాద సన్నిదిలో శతకాన్ని స్వరార్చన చేస్తుంటే భక్తులు భక్తి తత్వంలో మునిగిపోవటం ఆయన కవిత్వంలోని శక్తికి నిదర్శనం అన్నారు.116పద్యాల్లోని సారాంశాన్ని కవి రామమోహన్‌రావు మహాకవి ధూర్జటి స్వామి వారిని ఏవిధంగా కొల్చారో,ఆయన వరాలు, మహాత్యంను విపులీకరించారు. ఈకార్యక్రమాల్లో 30 మంది కవులు స్వరాలహరి చేసి వీనుల విందు చేసారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, పట్టణ కవి,రచయిత పోలసామి స్వర్ణమూర్తి పాల్గొన్నారు.

# ఎస్వీయూలో గందరగోళంగా పిజీ కౌన్సెలింగ్ విద్యార్ధులకు సమయం ఇవ్వని ఉన్నత విద్యా మండలి

**తిరుపతి (క్రీడా), నవంబర్ 18, ప్రభాతవార్త** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాల ఆధ్వర్యంలో పిజి సెట్ కౌన్సిలింగ్ సర్టిఫికేట్ పరిశీలన గురువారం నుంచి ప్రారంభమైంది. విద్యార్ధుల సర్టిఫికేట్లు పరిశీలన కేంద్రాల్లో విద్యార్ధులను ఎటువంటి కనీస సదుపాయాలు గానీ, సలహాలు సూచనలు కానీ సరిగా ఇవ్వకపోవడం విద్యార్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎస్వీయూలో ఆర్ట్స్, సైన్స్, మేనేజ్మెంట్ కళాశాల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా సైన్స్ కళాశాలలోని వివిధ కోర్సులలో చేరేందుకు విద్యార్ధులు పెద్ద సంఖ్యలో సర్టిఫికేట్ పరిశీలనకు హాజరయ్యారు. అయితే సిబ్బంది కొరత, విద్యార్ధుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యార్ధులకు త్రాగునీటి సదుపాయం కూడా కల్పించకపోవడం అలాగే సరైన సమాచారం అందించలేకపోవడం పెద్ద సంఖ్యలో వచ్చిన విద్యార్ధుల జనాభాని క్రమ పద్ధతిలో పిలువకపోవడం కూడా అధికారుల వైఫల్యంగా కనిపించింది. ఉదయం 9.30 గంటలకు వచ్చిన విద్యార్థి సాయంత్రం ఏడు గంటల అవుతున్న కూడా సర్టిఫికేట్ పరిశీలన పూర్తి కాకపోవడంతో తీవ్ర నిరాశ నిర్వేదంతో విద్యార్ధులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. సమయం రేపటి వరకే ఉండటంతో విద్యార్ధుల్లో కొంత తీవ్ర ఆందోళన మొదలైంది. ఉన్నత విద్య మండలి వారు కూడా విద్యార్ధులకు అర్ధరాత్రి సమయంలో సీట్ కేటాయించడం, సీట్ జాయినింగ్ రిపోర్టు కనీసం ఒక్కరోజు, రెండు రోజులు కూడా గడువు ఇవ్వకపోవడం పట్ల విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. విద్యార్ధులు జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వడానికి కనీసం వారి రోజులైన సమయం ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్ధులకు పెద్ద కమిటీ హాల్లో కానీ, శ్రీనివాస్ ఆడిటోరియంలో కానీ కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు



కౌన్సిలంగ్ కోసం వేచి వున్న విద్యార్థులు

చేసి ఉంటే విద్యార్ధులకు అన్ని రకాలుగా అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉండేదని విద్యార్థి సంఘాల నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్ధులు తాకిడి ఎక్కువగా ఉంటుందని ముందు సూచనతో సర్టిఫికేట్ పరిశీలన గడువును పొడిగించాలని, అలాగే సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పూర్తి స్థాయిలో విద్యార్ధులకు సర్టిఫికేట్లు పరిశీలనలో సమయాభావం చూసుకుని చర్యలు తీసుకోవాలన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలి

### తిరుమలేశుని సేవలో కాశీపీఠాధిపతి సమ్యమిదేంద్రస్వామి

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరినట్లు వారణాశి కాశీమఠం సంస్థాన్ పీఠాధిపతి సమ్యమిదేంద్రతీర్థస్వామి తెలిపారు. దేశప్రజలు భక్తిభావంతో మెలగాలని సూచించారు. భగవన్నామస్మరణతోనే అంతా మంచి జరుగుతుందని



తెలిపారు. సమ్యమిదేంద్ర తీర్థస్వామి తన శిష్యులతో కలసి శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయ మహ ద్వారం వద్ద టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి మొక్కుకున్న స్వామి ఆనందనిలయంలోని వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, విజయకృష్ణదీక్షితులు, ఆలయ పేష్కార్ శ్రీహరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు అమ్మవారి ఆలయంలో లక్ష కుంకుమార్చన

**తిరుచానూరు,నవంబర్ 18 ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోతసవాల సందర్భంగా నేడు శనివారం ఆలయంలో లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహిస్తారు.అనంతరం అమ్మవారి ఉత్సవర్లను శ్రీకృష్ణస్వామి ముఖ మండపానికి వేంచేపు చేస్తారు.అక్కడ ఉదయం 8 నుండి 12 గంటల వరకు లక్ష కుంకుమార్చన నిర్వహిస్తారు.గృహస్తులు(ఇద్దరు) 1,116 రూ॥లు చెల్లించి టికెట్ కొనుగోలు చేసి లక్ష కుంకుమార్చన సేవలో పాల్గొనవచ్చు.వీరికి ఒక ఉత్తరీయం,ఒక రవిక,రెండు లడ్డూలు,రెండు వడలు అందచేస్తారు.ఈ టికెట్లను ఆలయం వద్ద గల కౌంటర్‌లో కరెంట్ బుకింగ్ ద్వారా పొందవచ్చు. 19వ తేదీ శనివారం సాయంత్రం 6-30 నుండి రాత్రి 8-30 గంటల వరకు పుణ్యాహవచనం,రక్షా బంధనం,ఆలయ నాలుగు మాడవీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించిన తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు వివరాలిలా..20వ తేదీ ఉదయం ధ్వజారోహనం,రాత్రి చిన్నశేషవాహనం,21 ఉదయం పెద్దశేషవాహనం, రాత్రి హంసవాహనం,22 ఉదయం ముత్యపుపందిరి వాహనం,రాత్రి సింహవాహనం,23 ఉదయం కల్పవృక్ష వాహనం,రాత్రి హనుమంవాహనం,24 పల్లకీ ఉత్సవం,రాత్రి గజవాహనం,25 ఉదయం సర్వభూపాలవాహనం,రాత్రి స్వర్ణరథం,గరుడవాహనం,26 ఉదయం సూర్యప్రభ వాహనం,రాత్రి చంద్రప్రభ వాహనం,27 ఉదయం రథోత్సవం,రాత్రి అశ్వవాహనం,28 ఉదయం పంచమితీర్థం,రాత్రి ధ్వజారోహనంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగుస్తాయి.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

## : ఎన్నికల ప్రధాన అధికారి మీనా

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పల్నాడు జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం కలెక్టరేట్‌లో ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. 2022-23 అంచనా ప్రకారం జనాభా లెక్కల ఆధారంగా ఓటర్ల సంఖ్య 726 ఉండాలన్నారు. అంతకన్నా ఎక్కువ నమోదైన పక్షంలో బూత్‌స్థాయిలో మళ్ళీ భర్తీ చేసి చేర్పులు, మార్పులు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. కొన్ని నియోజకవర్గాలలో జనాభా నిష్పత్తి కన్నా అదనపు ఓటర్ల జాబితా ఎక్కువగా ఉన్నట్లు గుర్తిస్తే అటువంటి పోలింగ్ కేంద్రాలను మళ్ళీ తనిఖీ చేసి సరైన జాబితాను తయారు చేయాలన్నారు. అదే విధంగా తగిన రశీదులను పొందాలని, ట్రాన్స్ జనరల్స్, గిరిజన తెగలవారికి ఓటుహక్కును కల్పించాలని సూచించారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ శివశంకర్

# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'చెకుముఖి' ప్రతిభా పరీక్ష

**నూజెండ్ల, నవంబర్18, ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి చెకుముఖి సైన్స్ పోటీలు నిర్వహించారు. నూజెండ్ల జెడ్పి స్కూల్‌కు జట్టుకు మొదటి స్థానం, పాత నాగిరెడ్డిపల్లి జెడ్పి స్కూల్ జట్టుకు రెండవ స్థానం, నూజెండ్ల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థుల జట్టు మూడవ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ పి. కిరణ్‌బాబు, సైన్స్ ఉపాధ్యాయులు ఎల్. అంజిరెడ్డి, సిహెచ్ సుభాష్‌చంద్రరెడ్డి, సిహెచ్ శివరామకృష్ణ, పి. రామస్వామి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**ఈపూరు, నవంబర్18, ప్రభాతవార్త:** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన ఈపూరు గ్రంథాలయం నందు విద్యార్థులకు యువతను వేధిస్తున్న వ్యసనం-సామాజిక మాధ్యమం అనే అంశంపై వకృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించారు. అలాగే కరెంటు ఎఫైర్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈపూరు ఎస్పై వెంకట్రావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి హాజరై మాట్లాడారు. యువత మద్యం, మాధకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని విద్యార్థులు, యువత వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా రైతుకమిటీ ప్రమాణ స్వీకారం

**వినుకొండ, నవంబర్18, ప్రభాతవార్త:** రాష్ట్ర తెదేపా ఆదేశాల మేరకు నియోజవకర్గం, అన్ని మండలాల తెలుగు రైతు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక టీడీపీ కారా ్యలయంలో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర, జిల్లా రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రైతాంగం ఎదుర్కొంటున ్న సమస్యలపై సభ్యులు నిరంతరం పోరాడాలని, వైకాపా రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని జీ.వీ పేర్కొన్నారు.



# శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్ గ్రంథాలయానికి విచ్చేసి మాట్లాడారు. గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల సర్వోత్తమరావు, వెంకటరమణయ్యలు పూలమాలలు వేసి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో షేక్.పీర్ అహ్మద్, రత్నాకరం రాము, ఈవూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పలపాడు గ్రామంలో...**

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి , పాశం నారాయణరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాల విశిష్టతను ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు.

# ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఎల్ఐసి ఏజెంట్స్ వినతిపత్రం

**నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుకు ఎల్ఐసి ఏజెంట్స్ తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మస్తాన్‌రెడ్డి, షేక్.నబిబాజీ, ప్రసాద్, సి.హెచ్.వెంకటేశ్వరరావు, లింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఏజెంట్లకు నష్టం కలుగజేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. భీమా సుగం పేరుతో లక్షలాది మంది ఏజెంట్ల నడ్డి విరగకొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచనను వెనక్కి తీసుకోవాలన్నారు. పార్లమెంట్‌లో ఎల్ఐసి ఏజెంట్ల వాణిని వినిపించాలని కోరారు.

# రొంపిచర్లలో టిటిడి కళ్యాణ మండపం

**రొంపిచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని డిసెంబర్ నుండి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచర్ల మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారంలో టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కళ్యాణ మండపానికి శంఖుస్థాపన చేస్తారని, అన్నివర్గాల ప్రజల సహకారంతో మండలంలో ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా శివాలయానికి నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించడం జరిగిందన్నారు. సిజిఎఫ్ ద్వారా రూ.21 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మించామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయంలో ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే గోపిరెడ్డి, గ్రామ పెద్దలు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో నేడు రేపు, ఓటుహక్కు నమోదుపై అవగాహన

**గుంటూరు నగర పాలక సంస్థ, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో శనివారం, ఆదివారాలు "స్పెషల్ క్యాంపెయిన్ డేస్"జరుగుతాయని నగర కమీషనర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2022స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌లో భాగంగా నగరంలోని తూర్పు250, పశ్చిమ 282పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 19,20తేదీల్లో బిఎల్‌ఓలు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు, గతంలో కేవలం అక్టోబర్ 1నాటికి 17ఏళ్ళ ్ళ నిండినవారికీ మాత్రమే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఎన్నికల సంఘం జనవరి1, ఏప్రిల్ 1, జూలై1, అక్టోబర్ 1 నాటికి 17ఏళ్ళునిండిన వారికి నూతన ఓటు ధరఖాస్తులు చేసుకోవడానికి వీలు కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఓలు ఓటు మార్పులు చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పులపై దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. కనుక ప్రజలు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని, యువత ప్రతి ఒక్కరూ తమ ఓటుని నమోదు చేయించుకోవాలని కోరారు. గుంటూరు నగరంలో డ్రాఫ్ట్ ముసాయిదాలో పశ్చిమ (94)లో 2,59,643, తూర్పు(95)లో 2,31,147అని మొత్తం ఓటర్లు 4,90,790అని అన్నారు. అందులో పశ్చిమలో 1,26,951మంది పురుషులు, 1,32,640మంది స్త్రీలు, ఇతరులు 52మంది అని, తొలగించిన ఓట్లు 14,700 తూర్పులో 1,12,510 మంది పురుషులు, 1,18,593 మంది స్త్రీలు, ఇతరులు 44మంది, తొలగించిన ఓట్లు 10,081లని తెలిపారు.



# పాదయాత్రలో ఉద్యోగులకు సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## --ఏపిజీఈఏ గుంటూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి

**గుంటూరు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో గుంటూరు జిల్లా మహిళా విభాగం కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఎల్ పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, సిపిఎస్ రద్దు చేయాలని కాంట్రాక్ ్ట ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పెండింగ్‌లో ఉన్నటువంటి డిఏ లను విడుదల చేయాలని తదితర హామీలు ఇచ్చి ఉన్నారు. ముఖ్యమంత్రి వాటిని తప్పనిసరిగా ఉద్యోగులకు ఇచ్చినమాటను నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీసామ్రాజ్యం, గౌరవాధ్యక్షులు హేమలత కోశాధికారి మణిశ్రీ, సాయిలీల ఉపాధ్యక్షురాలు విజయకుమారి, నాగమల్లేశ్వరీ, లలిత కుమారి, శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ వారి సౌజన్యంతో హిందూ కళాశాల లెక్చరర్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ యెల్లాప్రగడ మల్లికార్జునరావు రచించిన మకరంద బిందువులు మరియు దాసరి శివకుమారి రచించిన కర్మయోగి -అక్బర్ బీర్బల్ కథలు - బాలల సంపూర్ణ రామాయణం పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శి, సాహితీ సమాఖ్య, గుంటూరు ఎస్.వి.ఎస్.లక్ష్మీనారాయణ, మకరంద బిందువులు పుస్తకావిష్కర్తగా విశ్రాంత ప్రాచార్యులు, రచయిత డాక్టర్ బీరం సుందరావు, డాక్టర్ సుజన్‌కుమార్, స్వాతి దంపతులు కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమీక్షకులుగా నిఘంటు నిర్మాత పెద్ది సాంబశివరావు, విశ్లేషకులుగా డాక్టర్ యెల్లాప్రగధ మల్లికార్జునరావు, వి శ్రాంత ఉపాధ్యాయిని దాసరి శివకుమారి పాల్గొన్నారు. డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు నిర్వహణలో సభా కార్యక్రమాలు జరిగాయి. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, అతిధులు జ్యోతిప్రకాశనంతో కార్యక్రమాలను ప్రారంభించారు. గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ వారు అతిధులను, రచయితలను ఘనంగా సత్కరించారు. సంస్థ కన్వీనర్ గుళ్ళపల్లి రాఘవేంద్రరావు వందన సమర్పణ చేశారు.



# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గుంటూరు విద్య, నవంబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక స్టెమ్ స్కూల్లో జాతాయ గ్రంథాలయ వారోత్సవాల సందర ్భంగా భారీ పుస్తక ప్రదర ్శన ఏర్పాటుచేశారు. ఈ పుస్తక ప్రదర్శనను సెంట్రల్ బుక్ డిపో సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనలో భాగంగా సుమారు లక్షకు పైగా పుస్తకాలను ప్రదర్శించారు. ఈ పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమలావతి, లయోల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్ హాజరయ్యారు. సిస్టర్ అమలావతి రిబ్బన్ కట్‌చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో భాగంగా స్కూల్‌కు బుక్స్‌ను డొనెట్‌చేస్తూ సహకరిస్తున్న స్టూడెంట్స్‌కు సర్టిఫికేట్లు అందజేశారు. స్టెమ్ స్కూల్ ప్రిని ్సపాల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ భరత్ మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క అవసరాన్ని, పుస్తకాల విలువను తెలియజేశారు. ఫాదర్ భరత్ మాట్లాడుతూ సిస్టర్ అమలావతి, ఫాదర్ సురేష్ యొక్క సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టెమ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ దిలీప్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.




# రేపు అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 18, ప్రభాతవార్త :** ప్రతి ఆదివారం అవగాహన సంస్థ గత 8సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలలో భాగంగా ఈవారం మూత్ర సంబంధిత సమస్యలు, వ్యాధులపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. నవంబర్ 20వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రధానవక్తగా ప్రముఖ యురాలజిస్ట్ డాక్టర్ వి.వెంకటరాయుడు పాల్గొంటారన్నారు. కిడ్నిలో రాళ్ళు ఏర్పడటం, ప్రోస్టేట్ గ్రంధి ఇబ్బందులు తదితర మూత్రనాళ్ళ సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్న నేపధ్యంలో అవగాహన సంస్థ ఈ సభ ఏర్పాటు చేసింది. సభకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరు కావాల్సిందిగా అవగాహన సం స్థ విజ్ఞప్తి చేస్తుంది.

# ఘనంగా మండల స్థాయి చెకుముకి సంబరాలు

**దాచేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న చెకుముకి సంబరాల్లో భాగంగా ఈరోజు దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు శుక్రవారం మండల స్ధాయి చెకుముకి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సంబరాలకు మండలంలోని 10ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్దులు పాల్గోన్నారు. మండల స్ధాయిలో ప్రైవేటు పాఠశాలల్లో మదర్ థెరిస్సా మరియు గీతా గురుకులం పాఠశాలలు ప్రధమ ద్వితీయ బహుమతులు ,ప్రభుత్వ పాఠశాలల్లో జ్యోతిరావు పూలే మరియు ఏపి మోడల్ స్కూల్ ప్రధమ ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. గెలుపొందిన విజేతలకు మొమెంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో ముఖ్య అతిధిగా జడ్సీస్కూల్ ప్రిన్సిపాల్ శైలజా పాల్గోని మాట్లాడుతూ సమాజంలోని ముఢనమ్మకాలు పోయేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు వట్టుపు నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, ఆంజనేయరాజు, తదితరులు పాల్గోన్నారు.

# 20న కాపు వనసమారాధన

**దాచేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** 20వ తేది ఆదివారం మండల కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస కాపు వనసమారాధన కార్యాక్రమం నిర్వహించనున్నట్లుదాచేపల్లి మండల కాపు సోదరులు తెలిపారు. ఈ కార్తీక వనసమారాధన కార్యాక్రమం స్దానిక శ్రీవీర్ల అంకమ్మ తల్లి దేవస్దానం నందు జరుగనున్నట్లు మండలంలోని శ్రీకృష్ణదేవరాయ, కాపు, బలిజ, మున్నూరుకాపు సోదర సోదరీమణులు కుటుంబ సమేతంగా ఈ కాపు కనసమారాధనలో పాల్గోని విజయవంతం చేయాలని కాపు సంఘం నాయకులు కోరారు.

# తక్కెళ్ళపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం

**దాచేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త:** మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో శనివారం నర్సరావుపేటకు చెందిన డా.యం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ద్రోణాదుల నరసింహారావు మెమోరియల్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వైకాపా నాయకులు ద్రోణాదుల రమణ శుక్రవారం తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌యస్ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వైకాపా పాలనలో మాఫియాలే

## : తెదేపా రాష్ట్రకార్యదర్శి చౌటా శ్రీనివాసరావు విమర్శ

సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వం, జగన్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన దగ్గర నుంచి ల్యాండ్, సాండ్, వైన్ అన్ని మాఫియాలేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు విమర్శించారు. ఇటీవల ఈడి ద్వారా బయటపడిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ను సిబిఐ దర్యాప్తు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దల సహకారంతో ఫ్లైట్‌లలో పెద్ద పెద్ద సూట్‌కేస్‌లలో డబ్బు తరలించడం ఈ ప్రభుత్వం పెద్దల ప్రమేయం ఉందనేది స్పష్టమవుతుందన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి ప్రభుత్వ పెద్దలు తాము సంపాదించిన డబ్బును ఈ విధంగా విదేశాలకు తరలిస్తున్నారన్నారు. అవినీతి పరులకు కొమ్ము కాస్తున్న కేంద్రం, ఇతర పెద్దలు రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు అన్నారు.

# 20న విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలు పంపిణీ

**మంగళగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త :** మంగళగిరి తెనాలి రోడ్డులోని శ్రీ మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపంలో ఈనెల 20వ తేదిన శ్రీ మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ 39వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ, సొసైటీ అధ్యక్షుడు మురుగుడు హనుమంతరావు తెలిపారు. మంగళగిరిలో శుక్రవారం తన కార్యాలయంలో సొసైటీ కార్యదర్శి ప్రగడ రాజశేఖర్‌తో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. పేద చేనేత కార్మికుల కుటుంబాల్లోని పిల్లలు విద్యలో అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో 39సంవత్సరాల క్రితం సొసైటీని ప్రారంభించామని, ఆనాటి నుంచి నేటి వరకు విద్యార్థులకు ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది 600మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సొసైటీ ద్వారా సహాయం పొందిన విద్యార్థులు ఉద్యోగాల్లో స్థి రపడి వారు కూడా పేద పిల్లలకు సహాయం అందించాలని ముందుకు వచ్చి సొసైటీకి ఆర్థిక సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కావున విద్యార్థులు వార్షికోత్సవానికి హాజరై సొసైటీ అందిస్తున్న ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# ఖాళీ స్థల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## --ఆళ్ళ రామకృష్ణారెడ్డి

**మంగళగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని ఆయా వార్డుల్లో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండడంతో మురుగునీరు చేరి దోమలు, పందులతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని, ఖాళీ స్థలాల యజమానులు గుర్తించి చట్టప్రకారం వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని



15వార్డు సచివాలయం పరిధిలోని 27వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఎమ్మెల్యే ఆర్కేకు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఖాళీ స్థలాల్లో పెరిగిన కంపచెట్లు, మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నామని పలువురు స్థానికులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ఆయా వార్డుల్లోని ఖాళీ స్థలాల యజమానులను వెంటనే గుర్తించి నోటీసులు జారీ చేయాలని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులు స్పందించకుంటే నగరపాలక సంస ్థ ఆధ్వర్యంలో శుభ్రపరిరి అందుకైన ఖర్చుకు రెండింతలు జరిమానా విధించి ఖాళీ స్థల యజమానుల వద్ద నుంచి వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజారోగ్య విషయంలో ఉపేక్షించే ప్రసక్తే లేదని సత్వరమే నగరంలోని ఖాళీ స్థలాలన్నీ శుభ్రం చేయించుకొని ప్రహరీ గోడలు నిర్మించుకునేలా అధికారులు ఆయా స్థల యజమానులకు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే ఆర్కే సూచించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. వార్డులో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాదన సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# మిరప పంటలో నల్లతామర పురుగు నివారణపై ప్రచారం

**పిడుగురాళ్ళ, నవంబర్18, ప్రభాతవార్త:** పిడుగురాళ్ల మండలంలోని పందిరివారి పాలెం, జానపాడు గ్రామాలలో మిరప పంటలో నల్లతామర పురుగు నివారణపై శుక్రవారం హార్టీకల్చరల్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితర సిబ్బంది ప్రచారం నిర్వహించడం జరిగింది. మిరప పొలంలో అక్కడక్కడ చెట్టుకు మూడు నుంచి ఐదు తామర పురుగులు గమనించడం జరిగింది. అక్కడక్కడ బొబ్బరి ముడత గమనించడం జరిగింది. తెల్ల దోమ మరియు పచ్చదోమలను పసుపు మరియు నీలిరంగు అట్టలను 20నుండి 40 అట్టలను పెట్టుకోవాలని దీని నివారణకు వేప నూనె 1000పిపిఎం ఎకరాకు 400యంఎల్‌ను, మరియు మెటరైజం ఎకరాకు 500యంఎల్, బవేరియో బస్సియానా 500యంఎల్ ఎకరానికి, వర్తిశీలియం లకాని 500యంఎల్, శాండవిచ్ గం 250ఎమ్మెల్ ఎకరానికి, వీటిని అన్నిటికి ఒక కేజీ బెల్లం కలిపి డ్రమ్ములో 100లీటర్ల నీటిలో 24గంటలు నానబెట్టి పొలానికి పిచికారి చేయలని, అదేవిధంగా 10రోజులకు వేప నూనెకు బదులు గానుగ నూనెను కలిపి అదే విదముగా పిచికారి చేయాలన్నారు. ఇలా మూడు చెయ్యడం వలన రసంపీల్చే మరియు లద్దెపురుగు మరియు లార్వా కౌమార దశలు కూడా నివారించవచ్చునని ప్రతి మూడు రోజులకి 19-19-19లు గ్రోమెర్ కలిపి ఏకరాకు కేజీ స్ప్రే చెయ్యాలని, గమ్ 250యంయల్ కలుపుకోవాలి ప్రతి 20రోజులకి ఫార్ములా అర ఎకరానికి అరకేజీ స్ప్రే చేసిని యెడల సూక్ష్మ పోషకాల లోపాన్ని నివారించవ్చునన్నారు ఈ కార్యాక్రమంలో ఉద్యాన వన సహాయకులు విజయభాస్కర్, హనుమాన్‌నాయక్, మరియు గ్రామ రైతులు పాల్గోనడం జరిగింది.



# అభివృద్ధికి నాంది....సంక్షేమ పధకాలు...!

**పిడుగురాళ్ళ, నవంబర్18, ప్రభాతవార్త:** అభివృద్ధికినాంది-సంక్షేమ పధకాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్ అన్నారు. పిడుగురాళ్ళ పట్టణంలోని శివాలయం వద్ద గల ప్రభుత్వ నూతన ఆధార్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గోని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరకు సంక్షేమ పధకాలు అందించాలనే లక్ష్యంతో సియం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, ఆ దిశగానే సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలందరికి సంక్షేమ పదకాలు అందిస్తున్నారని అన్నారు. ఆధార్ సెంటర్లో పడిగాపులు కాసే పనిలేకుండా సచివాలయంలోనే ఆధార్ సెంటర్‌ని ఏర్పాటు చేసి ప్రభుత్వ ధరకే ఆధార్ మార్పులు, చేర్పులు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యాక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కెర శ్రీను, 29వ వార్డు కౌన్సిలర్ సైదావలి, వైయస్సార్‌సిపి సీనియర్ నాయకులు కోడూరి ప్రసాద్, స్కాలర్స్ డిగ్రి కాలేజీ ప్రిన్సిపాల్ జనార్ధన్ ,వైసిపి నాయకులు 14వ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# వాణిజ్యం

## ఆర్కియన్ కెమికల్స్ షేరు ర్యాలీ

ముంబై, నవంబరు 18: కరోనా వచ్చిన తర్వాత చాలా కెమికల్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్నాఇయ. ఈ క్రమంలో వాటి షేర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ఇదే రంగంలో వ్యాపారం చేస్తున్న ఆర్కియన్ కెమికల్స్ కంపెనీ ఐపిఒగా లిస్ట్ కాబోతోంది. అయితే మార్కెట్లోకి రాక ముందే ఈ స్టాక్ తన దూకుడుతో రికార్డులు సృష్టిస్తోంది. స్పెషాలిటీ కెమికల్స్ మేకర్ ఆర్కియన్ కెమికల్ ఐపిఒలో షేర్ల కేటాయింపు ఖరారైంది. ఇప్పుడు అందరి దృష్టి షేర్ల లిస్టింగ్‌పైనే ఉంది. కెమికల్ కంపెనీ ఐపిఒ మార్కెట్లో అధిక స్పందనను పొందింది. 32.23 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లకు కూడా బలమైన స్పందన కనిపించడం దీనిని రుజువు చేస్తోంది. ఆర్కియన్‌కెమికల్ షేర్ల గ్రే మార్కెట్ ప్రీమియం నిరంతరం పెరగగడం దానిపై ఆసక్తిని మరింతగా పెంచుతోంది. ఆర్కియన్ కెమికల్ గ్రే మార్కెట్ ప్రీమియం ప్రస్తుతం రూ.112 కి చేరుకుంది. దీంతో మార్కెట్ నిపుణులతో పాటు అనేక మంది రిటైలర్లను కూడా ఈ ఐపిఒ ఆకర్షిస్తోంది. అయితే ఈ ఐపిఒ సోమవారం నుంచి స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కావచ్చని తెలుస్తోంది. ఈ ఐపిఒ షేర్ల ధర బ్యాండ్ రూ.386-407గా కంపెనీ నిర్ణయించింది. లిస్టింగ్ సమయంలో స్టాక్ మంచి ప్రీమియం ధరను పొందగలదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంచనాల ప్రకారం ఇది రూ.519 స్థాయిలో లిస్ట్ చేయవచ్చు. ఆర్కియన్ కెమికల్ పబ్లిక్ ఇష్యూకి ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.658 కోట్లు సమీకరించింది. కెమికల్ కంపెనీ 16 కోట్ల షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుకు రూ.407 చొప్పున ఇప్పటికే కేటాయించింది. కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వాటిలో గోల్డ్‌మన్ శాక్స్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, బిఎన్‌పి పారిబాస్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, ఐసిఐసిఐ ప్రుడెన్సియల్, డిఎస్‌పి స్మాల్‌క్యాప్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా ఎంఎఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలున్నాయి.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 18: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సూచీలు ఆద్యంతం ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. దిగజారుతున్నాయి. సెన్సెక్స్ చివరికి 87.12 పాయింట్లు క్షీణించి 61,663.48 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 36.25 పాయింట్లు నష్టపోయి 18,307.65 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవంర్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అయితే కొను గోళ్ల మద్దతుతో



ఇంట్రాడే కనిష్టాల వద్ద మాత్రం భారీగా పుంజుకున్నాయి. కానీ పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేక పోయాయి. ఇటీవల గరిష్టాలకు చేరిన సూచీలు మళ్లీ లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలే మార్కెట్లో లిస్టయిన బికజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్ షేర్లు శుక్రవారం 6.90శాతం క్షీణించి రూ.314.50 వద్ద నిలిచింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్కెట్ విలువ రూ.50 వేల కోట్లు అధిగమించింది.

## విమానయాన సంస్థలన్నీ ఎయిరిండియాలోనే !

న్యూఢిల్లీ, నవంబరు 18: తమ ఆధ్వర్యంలోని అన్ని విమానయాన సంస్థల్ని ఎయిరిండియాతో కలిపే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక వ్యక్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎయిరిండియాను సొంతం చేసుకున్న టాటా గ్రూప్, దాని పునరుద్ధరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విస్తారా బ్రాండ్‌ను పూర్తిగా రద్దు చేసుకునే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో కలిసి టాటా గ్రూప్ ఈ విమానయాన సంస్థను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు విలీనం తర్వాత ఏర్పడే పెద్ద సంస్థలో ఎస్ఐఎకు ఇవ్వాల్సిన వాటాపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే టాటాతో ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి చర్చలు కొనసాగుతున్నాయని ఇటీవల ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎస్ఐఎ పేర్కొనడం విశేషం. విస్తారాతో పాటు ఎయిరేషియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఎయిరిండియాలోనే కలపాలన్నది టాటాల ప్రణాళిక.



## ట్విట్టర్ ఉద్యోగుల భోజనం వంద కోట్లు

వాషింగ్టన్, నవంబరు 18: ట్విట్టర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యాహ్న భోజన ఖర్చు కోట్లల్లో ఉంటుందని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ చెప్పారు. అమెరికా శాన్ ఫ్రాన్సిస్కో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు లంచ్ ఉచితంగా అందించేందుకు యేడాదికి దాదాపు 100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ఇకపై మధ్యాహ్న భోజన ఖర్చులను ఉద్యోగులే భరించాలని మస్క్ ఇటీవలే ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో మస్క్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఒక్కో ఉద్యోగికి మధ్యాహ్న భోజన ఖర్చు చాలా ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. అలాగే ఆఫీసుకు ఎవ్వరూ రాకపోవడంతో చాలా ఆహారం వృథా అవుతోందన్నారు. అందుకే ఉచిత భోజన సదుపాయం తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే చెబుతున్న దానిలో నిజం లేదని ట్విట్టర్ మాజీ ఉద్యోగి ఒకరు తెలిపారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులే భోజనానికి రోజూ 20 నుంచి 25 డాలర్లు ఖర్చు చేస్తున్నారని, అలాగే ఆఫీసుకు రోజు 20 నుంచి 50శాతం మంది ఉద్యోగులు వస్తున్నారన్నారు. కానీ సదరు మాజీ ఉద్యోగి వాదనలను ఖండించిన మస్క్ మరిన్ని వివరాలను వెల్లడించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న ఉద్యోగుల ఆహార సేవ కోసం సంవత్సరానికి 13 మిలియన్ డాలర్లను ట్విట్టర్ ఖర్చు చేస్తుందని ట్వీట్ చేశారు. భారత కరెన్సీలో దీని విలువ 100 కోట్ల రూపాయలు. ఒక్కో లంచ్‌కు దాదాపు 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.32వేలు ఖర్చు అవుతుందని మస్క్ గతంలో పేర్కొన్నారు. ఇక రికార్డుల ప్రకారం గరిష్టంగా 25శాతం ఉద్యోగులు మాత్రమే ఆఫీసులకు వస్తున్నారని చెప్పారు. సగటు ఆక్యుపెన్సీ 10శాతం కంటే తక్కువగా ఉందన్నారు. సిద్ధంగా ఉన్న అల్పాహారం తినే వారికంటే తిరిగి అల్పాహారం తయారు చేసుకునే వారే ఎక్కువ అన్నారు. అలాగే కార్యాలయంలో రాత్రి పూట ఎవ్వరూ ఉండడం లేదు కాబట్టి వాళ్ల రాత్రి భోజనం గురించి ఆలోచించడమే లేదని అన్నారు. సంస్థలో ఖర్చులు తగ్గించేందుకు మస్క్ ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులకు భోజనానికి ఛార్జీ విధించాలనే ఆయన నిర్ణయం ఆశ్చర్యం కలిగించడం లేదు.



## డబ్బులు వృథా చేయకండి: ప్రజలకు బెజోస్ సూచన

వాషింగ్టన్, నవంబరు 18: ఖర్చు విషయంలో దిగ్గజ వ్యాపారవేత్త, అమెజాన్ సిఇఒ జెఫ్ బెజోస్ సూచనలు చేశారు. ఆర్థిక మాంద్యం ముంచుకొస్తుందని హెచ్చరించిన ఆయన కొన్ని చిట్కాలు చెప్పారు. ఈ హాలీడే సీజన్‌లో అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, డబ్బు దాచుకోవాలని ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'మీరు ఒక పెద్ద టివి కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా, కాస్త ఆగండి. మీ నగదును మీ దగ్గరే ఉంచుకోండి. టివి, ఫ్రిజ్ కారు ఏదైనా కావొచ్చు. రిస్క్‌కు కాస్త దూరంగా ఉండండి. వ్యాపారాన్ని విస్తరించేందుకు పెట్టుబడి విషయంలో కూడా చిన్న వ్యాపారవేత్తలు కాస్త ఆలోచించండి. కొనుగోలుకు బదులు నగదు నిల్వలు పెంచుకోండి. అంతా మంచి జరగాలని కోరుకుందాం. అలాగే కష్టకాలానికి కూడా సిద్ధంగా ఉందాం అని బెజోస్ సూచించారు.



## ఉద్యోగుల రాజీనామాల వార్తలతో 'రిప్‌ట్విట్టర్'

వాషింగ్టన్, నవంబరు 18: ఎలాన్ మస్క్ బాధ్యతలు చేపట్టాక ట్విట్టర్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితిపై ఇంటర్నెట్‌లో మీమ్స్ వెల్లువెత్తాయి. మస్క్ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించడం సంచలనం సృష్టించింది. ఇటీవల ట్విట్టర్‌లో ఎక్కువ గంటలు పనిచేయాలంటూ మస్క్ అల్టిమేటం జారీచేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు సామూహికంగా రాజీనామాలు చేస్తున్నారు.. ఇటీవల మస్క్ కీలక సభ్యులతో సమావేశం నిర్వహిస్తుండగానే కొందరు వెళ్ళిపోయితున్నారు. చాలా మంది ఉద్యోగులు రాజీనామా విషయంలో ఇక టైమ్ వృథా చేయకూడదని భావిస్తున్నారు. ట్విట్టర్‌లోని ఈ పరిస్థితి మీమ్ క్రియేటర్లకు చేతినిండా పని దొరికినట్లయింది. రిమ్‌ట్విట్టర్‌తో మీమ్స్ వెల్లువెత్తాయి. మరోవైపు అల్టిమేటం జారీచేస్తూ పంపిన ఫారం సమర్పించడానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, మస్క్ ఉద్యోగులకు ఓ లేఖ రాసినట్లు తెలుస్తోంది. అందులో ఉద్యోగుల్ని బతిమిలాడినట్లు తెలిసింది. అలాగే కంపెనీ లోని కొంత మంది కీలక వ్యక్తులతో సమావేశం కూడా నిర్వహించినట్లు సమాచారం. అయినప్పటికీ, ఉద్యోగులు వెనక్కి తగ్గడం లేదని తెలుస్తోంది. ఎవరూ సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను బహిర్గతం చేయొద్దని ఉద్యోగులను కోరారు.



## టాంజానియా పోలీసులకు అశోక్ లేలాండ్ వెహికిల్స్

టాంజానియా, నవంబరు 18: వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ తాజాగా టాంజానీయి పోలీసు బలగాలకు 150 వాహనాలను సరఫరా చేసింది. వీటిలో సిబ్బంది ప్రయాణించేందుకు కావాల్సిన బస్‌లు, పోలీసు ట్రూప్ క్యారియర్స్, అంబు లెన్స్‌లు, రికవరీ ట్రక్స్, సరుకు రవాణా వాహనాలు ఉన్నాయి. టాంజానియా పోలీసు బలగాలు ఇప్పటికే అశోక్ లేలాండ్ తయారీ 475 వాహనాలను వినియోగిస్తున్నాయి. మరిన్ని వాహనాలను టాంజానియాకు సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14